జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా) సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి



సంపుటి 15 సంచిక 61 విశాఖపట్నం | మంగళవారం 08 నవంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00


## అధికారులు రబీకి సిద్ధంగా ఉండాలి..: జగన్



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: అధికారులు రబీకి అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. వ్యవసాయ శాఖపై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఎంఎస్పీ కన్నా తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చిందనే మాట రావొద్దని సీఎం జగన్ సూచించారు. దీన్ని అధికారులు సవాల్ గా తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల పాత్ర లేకుండా చేస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖతో పౌరసరఫరాల శాఖ అనుసంధానం కావాలన్నారు. రైతులకు మంచి జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఆర్బీకేలో ఒక డ్రోన్ ను ఉంచేలా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. భూసార పరీక్షలు చేసే పరికరాలను ఆర్బీకేల్లో ఉంచాలన్నారు.

**ఆ రోజే ఖాతాల్లోకి ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బు జమ..**

ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు జగన్ సర్కార్ గుడ్ న్యూస్ అందించింది. వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాలతో పాటు పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని నవంబర్ 29వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు పేర్కొంది. ఇటీవల అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో వ్యవసాయశాఖపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. ధరకన్నా తక్కువకు అమ్ముకున్నామని రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుకోకూడదని, దీన్ని ఒక సవాలుగా తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల పాత్ర తీసివేస్తున్నామని స్పష్టం చేశారు. రైతులకు గరిష్ట ప్రయోజనాలు అందించేలా ధాన్యం సేకరణ కొనసాగాలని.. దానికి తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ-క్రాపింగ్ డేటాను వాడుకుని అత్యంత పటిష్ట విధానంలో ధాన్యం సేకరించాలన్నారు. వ్యవసాయ శాఖతో పౌరసరఫరాల శాఖ అనుసంధానమై రైతులకు మంచి జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. రబీకి అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులను జగన్ ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు సహా రైతులకు కావాల్సినవన్నీ సమయానుకూలంగా సమకూర్చుకోవాలని అన్నారు. రబీ సీజన్‌లో 22.92 లక్షల హెక్టార్లలో పంటలు వేస్తారని అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది.

## శ్రీకాకుళం జిల్లాలో దారుణ ఘటన



శ్రీకాకుళం, :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా మందస మండలం హరిపురంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో ప్రత్యర్థులు ఇద్దరు మహిళలపై దాష్టీకానికి ఒడిగట్టారు. ఇద్దరు మహిళలపై ట్రాక్టర్ తో కంకర మట్టి వేశారు. గమనించిన స్థానికులు మట్టిని తొలగించి మహిళలను కాపాడారు. హరిపురం గ్రామానికి చెందిన ఆనందరావు, ప్రకాశ్ రావు, రామారావులు తమ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బాధిత మహిళలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి తమను, తమ స్థలాన్ని కాపాడాలని కోరుతున్నారు. ఆనందరావు, ప్రకాశ్ రావు, రామారావులపై చర్యలు తీసుకోవాలని వేడుతున్నారు.

## ట్విట్టర్‌లో ఉద్యోగుల కోతను ఖండించిన కేంద్ర ప్రభుత్వం



ఢిల్లీ: ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్ ఇటీవల కంపెనీలో సుమారు 50 శాతం మంది ఉద్యోగులపై వేటువేసిన విషయం తెలిసిందే. ఉద్యోగుల కోతపై తాజాగా కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఎలాన్ మస్క్ తీసుకున్న నిర్ణయాన్ని ఖండించింది. ఉద్యోగులకు కొంత సమయం ఇచ్చి ఉండాల్సిందని తెలిపింది. 'భారత్‌లో ట్విట్టర్ తమ ఉద్యోగుల్ని తొలగించడాన్ని మేం ఖండిస్తున్నాం. మరో ఉద్యోగంలోకి మారేందుకు వారికి తగినంత సమయం ఇచ్చి ఉండాల్సింది' అని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న టెస్లా (మిగతా 2లో..)

## ఉత్తరప్రదేశ్‌లో దారుణం ..

**మహిళలపై లాఠీలు, కర్రలతో పోలీసుల దాడి**



లక్నో : ఉత్తర ప్రదేశ్ లో దారుణం జరిగింది. మహిళలను అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు పోలీసులు కర్రలు, లాఠీలు, పైపులతో విచక్షణా రహితంగా దాడిచేశారు. యుపి పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు వైరలయ్యాయి. వివరాల ప్రకారం... అంబేద్కర్‌నగర్ జిల్లా జలాల్‌పూర్‌లోని ఓ ప్రాంతంలో ఇటీవల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఆ ప్రాంతం తమదంటూ కొందరు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. దీంతో ఆ ప్రాంతంపై అప్పటినుంచి వివాదం కొనసాగుతోంది. విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ... స్థానిక ప్రజలు ఆదివారం ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆందోళన చేస్తున్న ప్రాంతానికి చేరుకున్నారు. నిరసనకారులపై లాఠీలు, పైపులు, కర్రలతో విచక్షణా రహితంగా దాడిచేశారు. కొందరు మహిళలు పోలీసుల వాహనాలపై రాళ్లు రువ్వడంతోనే వారిని చెదరగొట్టేందుకు లాఠీ చార్జ్ చేయాల్సి వచ్చిందని అంబేద్కర్ నగర్ సీనియర్ పోలీస్ అధికారి అజిత్ కుమార్ తెలిపారు. ఓ పోలీస్ వాహనం ధ్వంసమైందని చెప్పారు.

## అగ్రవర్ణ పేదలకు 10 శాతం కోటా.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: అగ్రవర్ణాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్‌ను కల్పించిన విషయం తెలిసిందే. అయితే ఆ కోటాను సవాల్ చేస్తే వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం ఇవాళ తీర్పును వెలువరించింది. చీఫ్ జస్టిస్ యూయూ లలిత్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పును వెల్లడించారు. ఈడబ్ల్యూఎస్ కోటాను సుప్రీంకోర్టు సమర్థించింది. అయిదుగురు సభ్యులు ఉన్న ధర్మాసనంలో సీజేఐ లలిత్‌తో పాటు జస్టిస్ దినేశ్ మహేశ్వరి, ఎస్ రవీంద్ర భట్, బేలా ఎం త్రివేది, జేబీ పర్దివాలాలు ఉన్నారు.జస్టిస్ రవీంద్ర భట్ కోటాను వ్యతిరేకించారు. (మిగతా 2లో..)

## డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై ప్రియాంక సెటైర్..



ఉనా: బీజేపీ తరచు చెప్పుకునే "డబుల్ ఇంజిన్" ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఛలోక్తులు విసిరారు. హిమాచల్ ప్రదేశ్‌లో బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వమే గత ఐదేళ్లుగా అధికారంలో ఉందని, బహుశా ఇంజిన్‌లో ఇంధనం నింపడం మరిచిపోయి ఉంటారని సెటైర్ వేశారు. నిరుద్యోగం, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అంశాలపై అధికార బీజేపీ సర్కార్ తీరును ఆమె ఎండగట్టారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనాలో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే లక్ష మందికి ఉద్యోగాలు కల్పిస్తామని, తొలి మంత్రివర్గ సమావేశంలోనే పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని హామీ ఇచ్చారు."ప్రతి ఐదేళ్లకు ఎన్నికలు వస్తాయి. ఇందులో పెద్ద విషయమేమీ లేదు. కానీ, ఈ ఎన్నికలు మీ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. ప్రజలు పాత పెన్షన్ పథకాన్ని ఎందుకు పొందలేకపోతున్నారు? కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఈ స్కీమ్ అమలవుతోంది. బాగా ఆలోచించండి" అని ర్యాలీకి హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రియాంక అన్నారు. బీజేపీ నేతలు వచ్చి తమకు ఓటు వేస్తే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తుందని చెబుతుంటారని, మరి గత ఐదేళ్లుగా వారు ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఐదేళ్లయినా డబుల్ ఇంజిన్ పనిచేయలేదని, బహుశా ఇంజిన్‌లో ఇంధనం నింపడం మరిచిపోయి ఉంటారని విమర్శించారు. అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ బీజేపీ ప్రభుత్వమే అధికారంలో ఉన్నప్పటికీ హిమాచల్ ప్రదేశ్‌లో 63,000 ఉద్యోగాలు భర్తీ కాకుండా ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తొలి క్యాబినెట్ సమావేశంలోనే లక్ష ఉద్యోగాల భర్తీకి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇదేమీ అసాధ్యమైనది కాదని, ఛత్తీస్‌గఢ్‌లో తాము ఆపని చేసి చూపించామని అన్నారు. ఇవాళ ఛత్తీస్‌గఢ్‌లో నిరుద్యోగం చాలా తక్కువగా ఉందని, గత మూడేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాలు అక్కడ ఇచ్చామని చెప్పారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 1.3 లక్షల ఉద్యోగాలు ఇచ్చిందని, (మిగతా 2లో..)

## మహారాష్ట్రలో మధ్యంతర ఎన్నికలు..!



ముంబై: మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని ప్రభుత్వం రాబోయే కొద్ది నెలల్లో కుప్పకూలనుందని, మధ్యంతర ఎన్నికలు రాబోతున్నాయని శివసేన ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే నేత ఆదిత్య థాకరే జోస్యం చెప్పారు. మధ్యంతర ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అకోలా జిల్లాలో సోమవారంనాడు జరిగిన ర్యాలీలో ఆదిత్య మాట్లాడుతూ, షిండే హయాంలో మహారాష్ట్రకు రావాల్సిన నాలుగు ప్రాజెక్టులు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయని, దీంతో 2.5 లక్షల ఉద్యోగాలను రాష్ట్రం కోల్పోయిందని అన్నారు. "విద్రోహుల ప్రభుత్వం రాబోయే రోజుల్లో కూలిపోవడం తథ్యం. మధ్యంతర ఎన్నికల దిశగా రాష్ట్రం పయనిస్తోంది" అని ఆయన అన్నారు.ఆదిత్య థాకరేను "చోటా పప్పూ" అంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అబ్దుల్ సత్తార్ చేసిన విమర్శలను ఆదిత్య తిప్పికొట్టారు. "నేను చోటా పప్పు కావచ్చు. మహారాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవడమే నాకు ముఖ్యం. అందుకోసం ఎవరు ఎలా పిలిచినా పిలుచుకోవచ్చు. మహారాష్ట్రలో చోటా పప్పునే మిమ్మల్ని పరుగులు తీయిస్తాడు. ఎందుకంటే మహారాష్ట్ర ప్రజలు మీరు (శివసేనపై తిరుగుబాటు) చేసిన ద్రోహాన్ని ఏమాత్రం సహించరు" అని ఆదిత్య అన్నారు. ముఖ్యమంత్రి షిండేనా, బీజేపీకి చెందిన ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిసా అనేది ఎవరూ చెప్పలేకున్నారని ఎద్దేవా చాశారు. అకాల వర్షాల కాలంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఈ సీజన్‌ను 'వెట్ డ్రాట్' సీజన్‌గా ప్రభుత్వం ప్రకటించాలని ఆదిత్య డిమాండ్ చేశారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే, మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# కార్తీక పౌర్ణమి పడిగం కార్యక్రమంతో పల్నాటి ఉత్సవాలకు శ్రీకారం

**వసతులు లేక ప్రతియేటా ఆచారవంతుల ఇబ్బందులు**

**ఎడారిని తలపిస్తున్న కారంపూడి వీర్ల గుడి ప్రాంతం**

**ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో**

**కన్నెత్తిచూడని అధికారులు, దేవాదాయ శాఖ**





కారంపూడి...నవంబర్07...ప్రజాపాలన... ప్రతినిధి: పౌరుషాల పురిటిగడ్డ పలనాటి సీమ నాటి రణక్షేత్రమే నేటి కార్యమపూడి దాయాదుల పోరులో భాగంగా మహాభారతాన్ని తలపించేదే ఈ పల్నాటి చరిత్ర ఆంధ్ర కురుక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన పలనాటి యుద్ధం తెలుగు చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం. ఈ ప్రాంతంలో పల్లవులు నివసించారు అందువలనే ఒకప్పటి పల్లవనాడుని నేడు పలనాడు గా పిలవబడుతుంది. వీరులను స్మరించుకుంటూ చేసే ఉత్సవాలు ప్రపంచంలో రోమ్ దేశంలో చేపట్టగా రెండవది భారతదేశంని ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లలోని నాటి కార్యమపూడి నేటి కారంపూడి లో జరుగుతాయి. 11వ శతాబ్దంలో కార్యమపూడిలో పలనాటి యుద్ధం జరిగింది అని చరిత్ర చెపుతుంది. బ్రహ్మనాయుడు, నాయకురాలు నాగమ్మలకు మధ్య ఆధిపత్య పోరులో భాగమే ఈ పలనాటి యుద్ధం. కార్తీక పౌర్ణమి రోజున పోతురాజు కు పడిగం కట్టి ప్రతి ఏటా కార్తీక అమావాస్య రోజు పలనాటి ఉత్సవాలు కారంపూడిలో ప్రారంభమై ఐదు రోజుల పాటు ఎంతో ఘనంగా జరుగుతాయి. కార్తీక అమావాస్య రోజునే పలనాటి వీరారాధన ఉత్సవాలు ఎందుకు ప్రారంభం అవుతాయి అంటే పలనాటి యుద్ధ సమయంలో కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు కారంపూడిలోని నాగులేరు ప్రక్కనే గల రణక్షేత్రంలో యుద్ధం జరిగినట్లు చరిత్ర చెపుతుంది. ఆ యుద్ధంలో అమరులైన వీరులను స్మరించుకోవాలనే ఉద్దేశంతో ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కారంపూడిలో వీరుల దేవాలయాన్ని ఔరంగజెబ్ పాలనలో జఫార్, ఫారిద్ అనే సైన్యధిపతులు నిర్మించారని చరిత్ర చెపుతుంది. అలాంటి ఎంతో ఘనచరిత్ర గల వీరుల దేవాలయం అభివృద్ధిలో అమాడు దూరంలో ఉందని చెప్పవచ్చు. వీరారాధనఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో నివసిస్తున్న వీరాచారవంతులు కచ్చితంగా కారంపూడి ఉత్సవాలలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఉత్సవాలు పిడుగు వంశం వారి ఆదీనంలో ప్రతి ఏటా ఘనంగా జరుగుతాయి. ఉత్సవాల బాధ్యతను పిడుగు వంశం వారికీ స్వయంగా బ్రహ్మనాయుడు ఏ అప్పచెప్పినట్లు చరిత్ర చెపుతుంది పలనాటి చరిత్రకు ఎంతో విశిష్టత ఉన్నప్పటికీ ఉత్సవాలకు వచ్చే భక్తులకు వసతులు లేక ఆలయప్రాంగణంలో బండల మీద లేదా కారంపూడిలోని వివిధ పాఠశాలలలో వసతులు ఏర్పాటు చేసుకోవలసిన పరిస్థితి కనపడుతుంది వీర్ల గుడి ప్రాంగణంలో చరిత్ర చిహ్నాలు కూడా చెదిరిపోయే ప్రమాదం ఉంది తిరునాళ్ల సమయంలో మహిళలు ఇబ్బందులు చెప్పలేనివి కనీసం వారి కోసం తూతూ మంత్రంగా స్నాన ఘట్టలు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి ఉత్సవాల సమయంలో చేతులు దులుపుకుంటారు. వీర్లగుడి ప్రాంతం ఎడారిని తలపిస్తుంది పిచ్చి చెట్లతో ఆ ప్రాంతమంతా అద్వానంగా కనిపిస్తుంది దేవాలయం చుట్టూ వీరారాధన ఉత్సవాలు తప్ప మిగిలిన సమయంలో కనీసం పారిశుధ్య పనులు కూడా చేపట్టని పరిస్థితి. వీర్ల దేవాలయంలో కనీసం నీటి వసతులు కూడా కరువాయ్యాయని చెప్పవచ్చు. మహిళల కోసం స్నానాలు తరువాత బట్టలు మార్చుకునేందుకు రెండు గదులను దివంగత నేత వైయస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో మహిళల కోసం నిర్మించారు. ఉత్సవాల సమయంలో తప్ప ఎప్పుడు ఆ గదులు తాళాలు వేసే ఉంటాయి తప్ప భక్తులకు ఏ మాత్రం ఉపయోగ పడటం లేదు అన్నా ప్రచారం వినబడుతుంది. దేవాలయ ప్రాంగణం ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో అంధకారంగా ఉంటుంది పలనాటి చరిత్రను చాటిచెప్పే కారంపూడిలోని వీర్ల దేవాలయ అభివృద్ధిని పట్టించుకునే నాధులే కరువయ్యారని చెప్పవచ్చు. గత ఏడాది జరిగిన ఉత్సవాలకు మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి పలనాటి ఉత్సవాల ముఖ్యంగా చాపకుడు కార్యక్రమనికి జిల్లా పరిషత్ సభ్యులు అభ్యర్ధన మేరకు జిల్లా పరిషత్ నుండి రెండు లక్షల నిధులు మంజూరు చేయించారు. పలనాటి ఉత్సవాలలో అతి ప్రధానమైనది మూడవ రోజు మందపోరు కార్యక్రమంలో భాగంగా అలనాడు బ్రహ్మనాయుడు కులమతాలకు అతీతంగా చేపట్టిన చాపకుడు కార్యక్రమన్ని ఇప్పటికి నిర్వహిస్తూనే ఉంటారు. ఈ చాపకుడు కార్యక్రమనికి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, ఆర్థిక సహాయాన్ని అందించి ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ఈసారి జరిగే ఉత్సవాలకు ఎమ్మెల్యే పిన్నెల్లి.రామకృష్ణారెడ్డి , ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు లు ప్రత్యేక శ్రద్ద వహించి పలనాటి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నుండి 20 లక్షల నిధులు మంజూరు చేయించాలని వీరాచారవంతులు కోరుతున్నారు. ఇదిఇలా ఉండగా ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో కనీసం కన్నెత్తి చూడరు అధికారులు ఇప్పటికైనా పలనాటి ఉత్సవాలకు సమయం దెగ్గర పడుతుండటంతో ముఖ్యంగా పంచాయతీ, రెవిన్యూ, దేవాదాయ, విద్యుత్, నీటిపారుదల శాఖ, ఎన్ఎస్పి అధికారులు మండలస్థాయి అధికారులైనా తహసీల్దార్, ఎంపిడిఓ లు పలనాటి ఉత్సవాల పై ఇప్పటి నుండే ప్రత్యేక ద్రుష్టి పెట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఉత్సవాలకు వచ్చే భక్తులకు కనీస సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని పలనాటి వీరాచారావంతులు అధికారులను కోరుతున్నారు.

# గుర్తుకొస్తున్నాయి..,

# ఆ మధుర జ్ఞాపకాలు.. బండ్ల బాపయ్య దాతృత్వం









**కనివిని ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా ముగిసిన శతాబ్ది ఉత్సవాలు**

**ఏ చిన్న పొరపాటు లేకుండా, విజయవంతంగా నిర్వహించిన కమిటీల ప్రతినిధులు**

**ఆనందంగా వచ్చి.., వెళ్లలేక బాధతో ఉద్వేగంతో వెళ్లారు..**

**వినూత్న చరిత్రకు శ్రీకారం చుట్టిన బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాలు**

**బండ్ల బాపయ్య శెట్టి దాతృత్వాన్ని ప్రశంసించిన అతిరథ మహారధులు**

**దేశ విదేశాల నుండి విచ్చేసిన పూర్వ విద్యార్థులు**

**తమ ఉన్నత స్థాయి హెూదాను పక్కన పెట్టి కార్మికులులా శ్రమించిన పూర్వ విద్యార్థులు**

చీరాల, నవంబర్ 07, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాలు, వినూత్న చరిత్రకు శ్రీకారం చుట్టాయి. బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ, బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాల కమిటీ ల సంయుక్త నిర్వహణలో, కమిటీ సభ్యులు, స్కూల్ కళాశాలల సిబ్బంది పూర్వ విద్యార్థుల సమిష్టి సహకారంతో, కనీ వినీ ఎరుగని రీతిలో, అంగరంగ వైభవం గా కనులపండువగా ముగిశాయి. శతాబ్ది ఉత్సవాలకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, సినీ ప్రముఖులు తనికెళ్ల భరణి, అజయ్ ఘోష్, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఎమ్మెల్సీ పోతుల సునీత, వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ తదితర ఆయా రంగాల ప్రముఖులు, అతిరథ మహారధులు బండ్ల బాపయ్య శెట్టి దాతృత్వాన్ని, బండ్ల బాపయ్య విద్యాసంస్థల ఔన్నత్యాన్ని ప్రశంసించారు. వందేళ్ళ క్రితమే,ఉచితంగా విద్యను అందించాలన్న బండ్ల బాపయ్య శెట్టి మహెూన్నత ఆలోచన, ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని ఆనాడే ప్రవేశపె ట్టడం, భావితరాల వారికి బంగారు బాటలు వేసింది అన్నారు. నిస్వార్థంగా విద్యా దానం చేసి, మహెూన్నతునిగా, దైవ సమానునిగా కొన్ని వేలమంది ఉన్నత స్థాయికి ఎదిగేందుకు దోహదపడ్డారన్నారు. అటువంటి మహెూన్నత వ్యక్తి ఆశయాల సాధనకు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, విద్యా సంస్థలలో పనిచేసి పదవీ విరమణ చేసిన సిబ్బందికి ఘన సన్మానం చేశారు. ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. బండ్ల బాపయ్య శెట్టి విగ్రహావిష్కరణ పైలాన్ ఆవిష్కరణ, సావనీర్ ఆవిష్కరణ, పూ ర్వ విద్యార్థుల పరిచయ వేదికలు, 1979 - 80 పదోతరగతి మరియు 1980 - 82 ఇంటర్ చదివిన పూర్వవిద్యార్థుల సహకారంతో నిర్మిం చిన డిజిటల్ ల్యాబ్ ప్రారంభోత్సవం, సినీ ఆర్టిస్ట్ అజయ్ ఘోష్, స్టేజి ఆర్టిస్ట్ డివి సుబ్బారావు, పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆహుతులను అలరించాయి. దేశ విదేశాల నుండి పూర్వ విద్యార్థులు విచ్చేయటం ప్రత్యేకతను సంతరించుకుంటే, ప్రతి ఒక్కరూ కార్మికునిలా, తమ హెూదాలు ప్రక్కన పెట్టి,శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసేందుకు చేసిన కృషి, న భూతో.., న భవి ష్యత్..., అని చెప్పటం అతిశయోక్తి కానే కాదు.మేళ తాళాలతో, గుంటూరు వారి భరతనాట్య విన్యాసాలతో అతిథులకు స్వాగతం పలికిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ అనువంశిక అధ్యక్షులు రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ బండ్ల అంకయ్య సభాధ్యక్ష తన శతాబ్ది ఉత్సవాల ప్రారంభం, ట్యాగ్‌లైన్ కింగ్ ఆలపాటి లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు ల సభా నిర్వహణ లో, అతిధులకు విద్యాసంస్థల వ్యవస్థాపకులు రావు సాహెబ్ బండ్లబాపయ్య శెట్టి కుటుంబీకులకు, కీర్తిశేషులు గొల్లపూడి రాధాకృష్ణయ్య శ్రేష్టి ఉచిత మధ్యాహ్న భోజన హాస్టల్ నిర్వాహకులు గొల్లపూడి సీతారామ్ కి, విద్యా సంస్థల కమిటీ పూర్వ పాలకవర్గ సభ్యులకు, ప్రస్తుత పాలక వర్గ సభ్యులకు అభినందన సత్కారాలు ఘనంగా జరిగాయి. కావలి వాస్తవ్యురాలు ప్రాస మణి హాస్యవల్లరి అలరించింది. శతాబ్ది ఉత్సవాల కమిటీ చైర్మన్ గొల్లపూడి సీతారాం సభాధ్యక్షతన,గురు సత్కారాలు, అభినందన సత్కారాలు, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ ఉపాధ్య క్షులు కోడూరి ఏకాంబరేశ్వర బాబు సభాధ్యక్షతన ముగింపు సభ పండుగ వేడుకలా జరిగాయి. కొసనం సుధాకరరావు, బట్టా మోహనరావు ల నిర్వహణలో, ముగింపు సభ,ఉమ్మిటి దక్షిణామూర్తి నిర్వహణలో సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. అప్పటివరకు మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకున్న పూర్వ విద్యార్థులు, ఒక్కసారిగా మళ్లీ వెళ్లిపోవాలని భావనతో ఉద్వేగానికి లోనయ్యారు. గుర్తుకొస్తున్నాయి .., ఆనాటి మధుర జ్ఞాపకాలు.., వీడలేనంటున్నాయి..,బండ్ల బాపయ్య విద్యాసంస్థల ప్రాంగణాన్ని..,బరువెక్కిన హృదయాలతో పూర్వ విద్యార్థులు, శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్న సంతృప్తితో వెళ్లలేక, వెళ్లిపోయారు. బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ అధ్యక్షులు రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ బండ్ల అంకయ్య, ఉపాధ్యక్షులు కోడూరు ఏకాంబరేశ్వర బాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బండ్ల శరత్ బాబు, సహాయ కార్యదర్శి కొసనం నాగమాంబ, శతాబ్ది ఉత్సవాల కమిటీ చైర్మన్ గొల్లపూడి సీతారామ్, కో-చైర్మన్ డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు, కార్యదర్శి ప్రత్తి వెంకట సుబ్బారావు, కోశాధికారి సజ్జా.గురుమూర్తి, బండ్ల పాపయ్య విద్యాసంస్థల కమిటీ సభ్యులు, ప్రిన్సిపాల్, హెడ్మాస్టర్, స్టాఫ్ మరియు పూర్వ విద్యార్థుల సమిష్టి సహకారంతో, మరో వందేళ్లు గుర్తుండిపోయేలా, బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. హాజరైన అతిథులకు, సహకారం అందించిన ప్రతి ఒక్కరికి, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ, శతాబ్ది ఉత్సవాల కమిటీల ప్రతినిధులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజధాని భూములు

## భీడు చేసిన పాపం ఎవరిది?

విజయవాడ: ఆనాడు చంద్రబాబు తీసుకున్న అనాలోచిత ఆలోచన రాజధాని నిర్మాణం పేరుతో 4000 ఎకరాలు సరిపోతాయనుకున్న భూమి 34,000 ఎకరాలు రెయతుల వద్ద తీసుకోవడం 4000 ఎకరాలు సరిపోతుందని ఆనాడు సాక్షాత్తు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు కు చేప్పేనని ఒక టీవీ చానల్ లో చెప్పిన మాటలు కనీసం ఒక పర్మినెంట్ రాజధాని నిర్మించకపోవడం 2000 ఎకరాలు కూడా వాడకపోవడం ఎనిమిది సంవత్సరాల పైన భయపడుతున్న ఇప్పటివరకు ఇటు రైతులు పడుతున్న బాధలు గాని మరోపక్క ప్రజల ఇబ్బందిని గాని ఏమాత్రం పట్టించుకోని పాలక ప్రతిపక్షాలు కూడా 34,000 ఎకరాలకు కౌలు రెతుల కి ప్రభుత్వం సంవత్సరానికి 50,000 చొప్పున కౌలు చేల్లిస్తునం అని ప్రభుత్వం చెబుతుంది కాని, భూమిని సద్వినియోగం చేయకపోవడం బలహీన వర్గాలకు ముఖ్యంగా పేద ప్రజలకు నాలుగు పంటలు పండే భూమిని ఎందుకు పనికిరాని బీడు భూమిగా మార్చిన ఈ పాపం ఎవరిది? ప్రజలు నోటికాడ ఆహారం అనేదాన్ని తీసిపారేసిన ఈ పాలకులు రాజధాని నిర్మాణం అనే పేరు మీద ఉద్యమాలు చేస్తూ కాలయాపన చేస్తా ఉన్నారు అసలు ఒక రాజధాని మూడు రాజధానులు చేస్తాం అనటునారుకథ ఈ రాజధాని గోల కన్నా మూడు రాష్ట్రాలుగా పాలన చేస్తే బాగుంటుంది కథ అనేది ప్రజల్లో ఉన్న ఇవాళటి అభిప్రాయం దానికి కారణం గత ఉమ్మడి రాష్ట్రంగా మద్రాసు ఆంధ్ర కలిపి ఉన్నప్పుడు తెలుగువాళ్లుకు ఒక రాష్ట్ర కావాలని తెలుగువాళ్లుకు ప్రేత్యక రాష్ట్రం విడదీసుకోగలిగాం ఈ రోజున తెలుగు రాష్ట్రం ఒకటి కాదు రెండు చేయాలని చెప్పి ఉద్యమాలు చేసి రెండుగా విడదీయడం జరిగింది కేవలం అధికారం అనే దాహంతో ఆనాడు చేసిన పని. ఈ రోజున ప్రజల్లో చిన్న రాష్ట్రాలుగా ఉండి ప్రజల అవసరాల కోసం పాలకులు అధికారులు అందుబాటులో ఉండేట్టుగా ఉంటే బాగుంటది కదా రాష్ట్రం విడిపోవడం అనేది కొత్త కాదు దయచేసి రాజధాని పేరు మీద అధికారకంగా 34000 ఎకరాల్లో అనధికారంగా 1,50,000 ఎకరాల భూమిని భీడు చేసిన పాపం పాలక ప్రతిపక్షలది కాదా .ఒక్కరాజధాని మూడు రాజధానులుగా పేరు చెప్పి పాలకులు ప్రతిపక్షాలు ఉద్యయమాల పేరుమీధ చేస్తున్న తప్పిదాలను కడ్డిస్తున పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి ఎ పి స్టేట్ కో ఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్.

## ట్విట్టర్‌లో ఉద్యోగుల కోతను

## ఖండించిన కేంద్ర ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సీఈవో ఎలాన్ మస్క్ సంచలన నిర్ణయాలతో పలు మార్పులు చేస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల కంపెనీలో సుమారు 50 శాతం మంది ఉద్యోగులపై వేటువేశాడు. ఇకపై వారంతా వీధులకు హాజరుకావాల్సిన అవసరం లేదని మెయిల్స్ పంపించారు. ఉద్యోగాల కోత ప్రక్రియ పూర్తయ్యేవరకు ట్విట్టర్ ఆఫీసులను మూసే ఉంచాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. కాగా, ఇప్పటికే భారత్‌లో ఉన్న 200 మందికిపైగా ఉద్యోగుల్లో మెజారిటీ ఉద్యోగులకు గుడ్ బై చెప్పారు. మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ విభాగాలను పూర్తిగా తొలగించిన మస్క్.. ఇంజినీరింగ్, సేల్స్ విభాగాల్లోనూ ఉద్యోగులను తొలగించారు.

## డబుల్ ఇంజిన్

## ప్రభుత్వంపై ప్రియాంక సెటైర్..

(మొదటి పేజీ తరువాయి)

కానీ హిమాచల్ ప్రదేశ్‌లో 63,000 ఉద్యోగాలు భర్తీ కాకుండా ఉన్నాయన్నారు. ఇక్కడి యువత ప్రతిభావంతులైన వారే కాకుండా బాగా చదువుకున్న వారని, కానీ వారి ఆకాంక్షలు నెరవేరడం లేదని, మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్లపై..**

గతంలో హిమాచల్ ప్రదేశ్ నుంచి సైన్యంలోకి 4,000 మంది రిక్రూట్ అయ్యే వాళ్లని, ఇప్పుడు 500 మంది మాత్రమే రిక్రూట్ అవుతున్నారని, వారిలో 75 శాతం మంది వెనక్కి తిరిగి వచ్చేస్తున్నారని ప్రియాంక అన్నారు. అధికారం కోసం ఎన్నికల మందు బీజేపీ నేతలు చాలా చెబుతారని, అధికారంలోకి రాగానే వాటిని మరిచిపోతారని, డబ్బులతో గెలవలేరని బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. తాము అధికారంలోకి రాగానే పాత పెన్షన్ స్కీమ్ తిరిగి తెస్తామని, 300 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇస్తామని, రూ.680 కోట్ల స్టార్టప్ ఫండ్ కేటాయిస్తామని, లక్ష ఉద్యోగాలు, 18 నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు ప్రతినెలా రూ.1,500 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రియాంక హామీ ఇచ్చారు. కాగా, నవంబర్ 12న హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

## అగ్రవర్ణ పేదలకు 10 శాతం కోటా..

## గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

దీనికి సీజేఐ యూయూ లలిత్ కూడా అంగీకారం వ్యక్తంచేశారు. జస్టిస్ లలిత్, భట్‌లు కోటాను వ్యతిరేకించారు. జస్టిస్ జేపీ పర్దీవాలా, జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ త్రివేదిలు ఈడబ్ల్యూఎస్ కోటాను సమర్థించారు. దీంతో 3-2 తేడాతో పిటిషన్‌ను కొట్టివేశారు. రాజ్యాంగంలోని 103వ సవరణను సుప్రీం స్వాగతించింది. విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా అమలుకు సుప్రీం పచ్చజెండా ఊపింది.అగ్రవర్ణ పేదలకు కోటా ఇవ్వడం చట్ట వ్యతరేకం కాదని, రాజ్యాంగం కల్పించిన 50 శాతం సీలింగ్ పరిమితిని కూడా ఉల్లంఘించడం లేదని కోర్టు తెలిపింది. 2019 జనరల్ ఎన్నికల ముందు ఈడబ్ల్యూఎస్ కోటాను ప్రభుత్వం తీసుకువచ్చింది. రాజ్యాంగంలోని 103వ సవరణ ద్వారా ఈ కోటాను అమలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ కొందరు సుప్రీంలో పిటీషన్ వేశారు.

# మంగినపూడి బీచ్‌లో గల్లంతైన బాలుడు మృతి



మచిలీపట్నం క్రైమ్ : నవంబర్ 06 ప్రజాపాలన: గొడుగు పేటకు చెందిన గోళ్ళ.నవీన్ కుమార్ అనే బాలుడు తన స్నేహితులతో కలిసి సరదాగా సముద్ర స్నానానికి మంగినపూడి వెళ్ళాడు. ఈ క్రమంలో అలల ఉధృతికి సముద్రంలో గల్లంతయ్యాడు. తనతో కలిసి స్నానానికి వెళ్లిన మరో ముగ్గురు క్షేమంగా బొడ్డుకు చేరుకున్నారు. వారు భయంతో సమీపంగా ఉన్న పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడ విధుల్లో ఉన్న స్థానిక రాబర్ట్ సన్ పేట ఇన్స్పెక్టర్, బందరు తాలూకా, ఆర్ పేట ఎస్ఐలు మరియు మెరైన్ ఎస్ఐ, సిబ్బంది మెరైన్ వారు కలిసి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. తదుపరి బాలుడు గల్లంతైన సమాచారం వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా పోలీసులే తెలియపరిచారు. చీకటి పడే వరకు గాలింపు చర్యలు చేపట్టి తదుపరి గాలింపును ఆపివేసి మరల ఈరోజు తెల్లవారుజాము నుండి గాలించడం మొదలుపెట్టారు. ఈరోజు ఉదయం బీచ్ పరిసర ప్రాంతాల వెంబడి తనిఖీలు గాలింపు చర్యలు పెదపట్నం నుండి ఇంతేరు చిన్న గొల్లపాలెం వరకు ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ సిబ్బందిని అప్రమత్తం చేసి బాలుడి ఆచూకీ కోసం సమాయత్త పరచడమైంది. అయితే పెదపట్నం బీచ్ ఒడ్డుకు బాలుడు మృతదేహం కొట్టుకు వచ్చిందని స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన పోలీసు వారికి సమాచారం ఇవ్వకుండా బాలుడు మరణించాడన్న వార్త జీర్ణించుకోలేక, బాధాతప్త హృదయాలతో సంఘటన ప్రాంతానికి వెళ్లి తాము తీసుకువెళ్లిన ద్విచక్ర వాహనంపై బాలుడు మృదేహాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. తదుపరి బాలుడు మృతదేహం పెదపట్నం బీచ్ వద్ద లభ్యమయిందని పోలీసువారికి సమాచారం ఇవ్వడంతో వెంటనే పోలీసులు ద్విచక్ర వాహనంపై వస్తున్న వారిని ఆపి ఒక వాహనాన్ని ఏర్పాటు చేసి బాలుడి మృతదేహాన్ని మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ క్రమంలో పోలీసు వారు సరైన గాలింపు చర్యలు చేపట్టలేదని, మృతదేహాన్ని తరలించడానికి సైతం వాహనం ఏర్పాటు చేయలేదని, అసత్య ఆరోపణలు సామాజిక మాధ్యమాల వేదికగా కొంతమంది ప్రచారం చేస్తున్నారు. గాలింపు చర్యలు వేరు వేరు ప్రాంతంలో జరగటం వలన పెదపట్నం బీచ్ వద్దకు చేరుకునే సరికి సమయం పట్టింది గాని, ఇందులో పోలీసు వారు సరిగా స్పందించలేదన్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని, ఇలాంటి అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం తప్పదని, బాలుడు గల్లంతైన దగ్గర నుండి ఈరోజు ఉదయం వరకు బందరు రూరల్ ఇన్స్పెక్టర్, తాలూకా ఇన్స్పెక్టర్, బందర్ తాలూకా ఎస్ఐ మెరైన్ ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, సిబ్బంది అందరూ కలిసి గాలింపు చర్యలు తీవ్రతరంగా నిర్వహించడం జరిగిందని, పోలీసు వారిని సంప్రదించి ఎలాంటి వివరణ తీసుకోకుండా పోలీస్ వారి ప్రతిష్టను భంగం కలిగేలా ప్రవర్తించాలని చూస్తే చర్యలు తప్పవని బందరు డిఎస్పి మాసుం భాష హెచ్చరించారు.

## అందరూ రిజిస్టర్ మెయింటైన్ చేయాలి

దాచేపల్లి ప్రజా పాలన న్యూస్.:దాచేపల్లి మండల వ్యవసాయ అధికారి డి పాప కుమారి మండలంలోని ఎరువుల , పురుగు మందుల డీలర్స్ కి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో పిడుగురాళ్ల %ూణూ% బి శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లడుతూ డీలర్స్ అందరూ విధిగా స్టాక్ రిజిస్టర్ ఫామ్ %చీ% లో, బిల్ బుక్స్ ఫామ్ %వీ% లో మాత్రమే మెయింటైన్ చెయ్యాలని, స్టాక్ బోర్డ్ ప్రైస్ బోర్డ్ మెయింటైన్ చేయాలని ఏ రోజు కి ఆ రోజు అప్డేట్ చేయవలెనని సూచించారు.అలాగే పురుగు మందుల రిజిస్టర్ ఫామ్ 12 లో, ఎక్స్పైరీ రిజిస్టర్ ను ఫామ్ 11 లో మెయింటైన్ చెయ్యాలని, సోర్స్ ఉన్న దగ్గరే పురుగు మందులు కొనుగోలు చేయాలని, ప్రిన్సిపల్ సర్టిఫికేట్ ఫైల్ మెయింటైన్ చేయాలని, ఎరువుల నియంత్రణ చట్టానికి, పురుగు మందుల చట్టానికి అతీతంగా ఎవరైన వ్యవహరించినట్టైతే లైసెన్స్ లు రద్దు చేస్తాం అని తెలియ చేసారు.ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల ఎరువులు, పురుగు మందుల డీలర్స్ అందరూ పాల్గొన్నారు.

## పెండ్ర రమేష్ ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీలో చేరిన ఎంబిసి కుల నాయకులు



అయినవిల్లి:నవంబర్07, ప్రజాపాలన ప్రతినిధి.:రాష్ట్ర బీసీ సాధికార సమితి ఎంబీసీ కన్వీనర్ పెండ్ర రమేష్ ,ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీలో కి ఎంబిసి (సంచార) కుల నాయకులు చేరారు. అమలాపురం పార్లమెంటరీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అధ్యక్ష తనలో ఈ నెల 6 వ తేదీ ఆదివారం సాయంత్రం ,ఎంబీసీ కన్వీనర్ పెండ్ర రమేష్ ,ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతులకు చెందిన సంచార జాతులు (ఎంబీసీ ) కులానికి చెందిన పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి ,అంబాజీపేట, మండలాల పలు గ్రామలకు చెందిన నాయకులు పెండ్ర ప్రభు టీమ్ మరియు ఎడ్లపల్లి టీమ్,వారికి రెడ్డి అనంత కుమారి ఆదివారం సాయంత్రం పార్టీ లోకి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంబిసి కమిటీ సభ్యులు ఎడ్లపల్లి తుక్కియ్య, అయినవిల్లి మండల పార్టీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుడుపూడి బుజ్జి , బత్తుల ఎర్రయ్య యడ్లపల్లి రాముడు, బత్తుల లక్షణ్ ,దనకొండ దాసు, మీసాల శ్రీను, బోడ్డు ప్రసాద్ , పెండ్ర ఏసు,పెండ్ర రాజు,.పెండ్ర దుర్గా ప్రసాద్, వాడపల్లి హరిష్, వాడపల్లి ప్రసాద్, వాడపల్లి అన్నబాబు,పెండ్ర చిన్న రమేష్ ,వాడపల్లి సురేష్ ,వాడపల్లి రాజేష్, పిండ్రాల శివ,పెండ్ర కోటేశ్వరరావు,పిండ్రాల రాంబాబు, మరియు గుబ్బల మూర్తి, మాజీ ఎంపీటీసీ దొనకొండ శ్రీను ,పెండ్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి



ప్రజాపాలన ప్రతినిధి: ఏ.కొండూరు మండలం రామచంద్రపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న-ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అధికారులకు తగు సూచనలు ఇస్తున్న - ఎమ్మెల్యే రక్షణనిధి ప్రజా ప్రతినిధులు-ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్యా గన్యా, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మీ, వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి,సర్పంచ్ సీతయ్య,ఎంపీటీసీ కోట పుల్లారావు, పిఎసిఎస్ చైర్మన్ ..వైసీపీ నాయకులు - మాజీ జెడ్పీటీసీ పాలెం ఆంజనేయులు,మండల యువజన అధ్యక్షులు చెన్నారావు, కే. నాగేశ్వరరావు,దాసరి సతీష్, మరియు ఎం పి డి ఓ నాగేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ లు సత్యనారాయణ, లక్ష్మి, ఏవో టిప్పు సుల్తాన్, ఈఓఆర్డి రాధిక, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. అంకరావు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గున్నారు.

## మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష సామినేని ఉదయభాను మర్యాదపూర్వక భేటీ



జగ్గయ్యపేట నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిది:పట్ట ణం 12వ వార్డ్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా నూతనంగా నియమితులైన వత్స వాయి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలుగా గంగిపోగు శీరిష,సెక్రటరీ గా చల్లంచర్ల నాగమణికోశా ధికారిగా వడ్డే సీతమ్మ సోమవారంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ సామినేని ఉదయభానుని మర్యాద పూ ర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభు త్వ సామినేని ఉదయభాను శాలువాతో ఘనంగా సత్కరించారు

## ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలి



ప్రజా పాలన ప్రతినిధి: ఎస్ సి, ఎస్ టి సబ్ప్లాన్ చట్టం-2013 కాల పరిమితిని తొలగించి చట్టాన్ని శక్తి వంతం చేయుట కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ (ఉప ప్రణాళిక కేటాయింపులు మరియు ఆర్థిక వనరుల వినియోగం) చట్టం 2019 నకు విధించిన పది సంవత్సరాల కాలపరిమితి 2023 కు ముగియనుంది. కాల పరిమితిని తొలగించి చట్టాన్ని శక్తివంతంగా కొనసాగించాలని, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పేరును ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలని, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ఉమ్మడి గుంటూరు జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప దావల ప్రేమ్ కుమార్ పల్నాడు జిల్లా మహిళా కోఆర్డినేటర్ మే డే వెంకటరమణ కమ్యూనిటీ మొబలైజర్ గడ్డిపతి కోటి రత్నం సోమవారం సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మాత్యులు శ్రీ అంబటి రాంబాబుకి దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని సమర్పించారు.నీటి పారుదల శాఖ మంత్రివర్యులు రాంబాబు మాట్లాడుతూ కాలపరమితని తొలగించి ,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించి శక్తివంతంగా, సమర్ధవంతంగా పనిచేసేలా కృషి చేస్తామని వారన్నారు. డిబిఆర్సి సంస్థ చేస్తున్న కార్యక్రమాలు చాలా ఉపయోగకరమైనవి అని సంస్థ డైరెక్టర్ అల్లడి దేవకుమార్ ని మరియు అసంస్థ కార్యకర్తలను అభినందించారు .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి 24 వ వార్డు కౌన్సిలర్స్ అచ్యుత శివప్రసాదరావు, మూడవ వార్డు కౌన్సిలర్ రామవత్ రామకృష్ణ నాయక్, వైయస్సార్సిపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు వల్లం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ డ్రాయింగ్ కాంపిటీషన్ కు అయినవిల్లి మండల విద్యార్థులు యశ్వంత్, వీరేంద్ర లు ఎంపిక



అయినవిల్లి నవంబర్07, ప్రజాపాలన ప్రతినిధి: దేశవ్యాప్తంగా ఎన్,టి.పి.సి నేషనల్ ధర్మపవర్ కార్పొరేషన్ వారి సేవ్ ఎనర్జీ అనే అంశం మీద, వారు విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 55 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారిలో అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం చింతన లంక పాఠశాలలో ఏడవ తరగతి చదువుచున్న, విద్యార్థులు కొయ్యల వీరేంద్ర, నిచ్చెన కోళ్ల యశ్వంత్, రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. ఈ ఇద్దరు వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా..ఈ డ్రాయింగ్ పోటీలో ఈ ఇద్దరు విద్యార్థులు సెలెక్ట్ అవ్వడానికికారణమైన అయినవిల్లి మండలం, చింతన లంక, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలడ్రాయింగ్ టీచర్, బి . ఉష , వారికి శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ఈ పోటీలకు ఎంపిక అయ్యారని టీచర్ ఉషాకు, ప్రధానోపాధ్యాయులు పాతం చెట్టి వెంకటరావు ప్రసాద్ ఆధ్వర్యంలో, ఈరోజు సోమవారం మధ్యాహ్నం సహా ఉపాధ్యాయులు చే దుస్సాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, విద్యా కమిటీ చైర్మన్ శ్రీరామ్, మరియు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్ని, ఇంకా ముందు ముందు మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని డ్రాయింగ్ టీచర్ బి. ఉషా,ను వారు అభినందించారు.

## మల్లెల అశోక్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి):మన్యాయవాది అశోక్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెల అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.నరసరావుపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెల అశోక్ మాతృమూర్తి మల్లెల మహాలక్ష్మి 12వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని 10వ వార్డ్ లో గల వృద్ధాశ్రమంలో పాస్టర్ లకు, వృద్దులకు బట్టలు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని మల్లెల అశోక్ మాతృమూర్తి మల్లెల మహాలక్ష్మి కి నివాళి అర్పించారు. అనంతరం వారిని స్మరించుకుంటూ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మల్లెల అశోక్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం పాస్టర్లు బట్టలు, వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి వ్యక్తి సేవ దృక్పథంతో ఉండాలని అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మండల అశోక్ వాళ్ళ మాతృమూర్తి మల్లెల మహాలక్ష్మి ద్వారా చేస్తున్న సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ వైఎస్ఆర్సిపి నాయకులు రమణారెడ్డి కందుల ఏ బ్ర , పంగులూరు విజయ్ కుమార్. గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్‌తో పల్లెల్లో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు: ఎమ్మెల్యేమొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధిరూ62 లక్షల అంచనా విలువతో జల జీవన మిషన్'' ద్వా రా ఇంటింటికి కుళాయి పథకం లో భాగంగా చేపట్టనున్న రక్షిత వాటర్ ట్యాంకు నిర్మా ణం మరియు వా టర్ లైన్ ఏర్పాటు పనులకు శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం శంకు స్థాపన నిర్వహించారుఈ సంద ర్భంగా ఆయన మా ట్లాడుతూ ఇంటింటికి సురక్షితమై న మంచినీటిని అం దించటమే జలజీవన్ మిషన్ లక్ష్యమని ,జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీటి కు ళాయి కనెక్షన్లు అందిస్తామని తె లిపారు ,పనులను త్వరితగతిన పూర్తి చేసి తాగునీ టిని సరఫరా చేయా లని కాంట్రాక్టర్లకు-అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సూచించారు , పై పులైన్ల ఏర్పాటు పనులను స్థానిక ప్ర జాప్రతినిధులు - పార్టీ నాయకులు దగ్గరుండి పర్యవే క్షించాలని సూ చించారు ఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ కస్తాల పున్నమ్మ , మాజీ మార్కెట్ యార్డ్ చై ర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు ,జడ్పిటిసి ము క్క పాటి నరసింహా రావు ,మండల పార్టీ కన్వీనర్ కందుల నాగేశ్వరరావు ,యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్ ,రాయల జానకి రామయ్య ,శాఖమూరి కృష్ణకుమారి ,లాల్ సా ,ఎంపీ టీసీ సభ్యులు కోట సత్యనారాయణ , మౌలాలి తది తరులు పాల్గొన్నారు




# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 08, నవంబరు 2022


## అమెరికా రియల్ రంగంలో తెలుగు సంతకం

అమెరికా రియల్ ఎస్టేట్ రంగంలో ఇటీవలికాలంలో తెలుగు వారి పెట్టుబడులు పెరుగుతున్నాయి. అమెరికాలో దశాబ్దాల కిందట స్థిరపడి, ఎంత సంపన్నులుగా ఎదిగిన తెలుగువారికైనా, తమ సంపాదనను పెట్టుబడులుగా పెట్టాల్సి వస్తే, తిరిగి స్వదేశంలో మాత్రమే మదుపు చేయడం ఇంతవరకూ అలవాటు. కానీ ఆ సాంప్రదాయానికి బీటలు వారుతున్నాయి. అమెరికాలోని తెలుగు సంపన్నులు అక్కడి రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అమెరికా రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను శాసించే స్థాయికి తెలుగువారు చేరుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. అమెరికాలో ఎన్నారైలు, తెలుగు వారి పరిస్థితి గతంలో ఇలా ఉండేది కాదు. ఇక్కడి సంపన్నులు తమ సంపదను రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టడంపై దృష్టి సారించడం చాలా తక్కువ. అందరూ ఆతిథ్యరంగం, ఐటీ, ఇతర రంగాలలో పెట్టుబడులు పెడుతూ వచ్చారు. ఐటీ రంగంలో కూడా ఇటీవలి కాలంలో విస్తరించిన పెట్టుబడులే ఎక్కువ. కొన్ని దశాబ్దాలకు ముందునుంచి కూడా తెలుగువారు ప్రధానంగా ఆతిథ్యరంగంలోనే స్థిరపడ్డారు. తెలుగు ప్రజల ఉనికి ఉండే అన్ని ప్రధాన నగరాల్లో తెలుగువారు నిర్వహించే తెలుగుదనపు భారతీయ హెూటళ్లు మనకు దర్శనమిస్తుంటాయి. ఈ పోకడలకు భిన్నంగా మనవారు ఇటీవలి కాలంలో రియల్ ఎస్టేట్ రంగంలోకి కూడా ప్రవేశించారు. ఇక్కడి తెలుగు సంపన్నులు తమకోసం ఇల్లు కొనుక్కోవడం, అద్దెల ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని మరికొన్ని ఇళ్లు కొనడం ఎప్పటినుంచో ఉన్నది. అంతే తప్ప స్థలాల కొనుగోలు, విక్రయం, ఇళ్ల నిర్మాణం, విక్రయం లాంటి పనులను ఒక వ్యాపారంగా భావించి అందులోకి దిగిన వారు స్వల్పం. రియల్ ఎస్టేట్ పెట్టుబడులు అనగానే వారి దృష్టి స్వదేశం మీదనే ఉండేది. అమెరికాలో ఆర్జించినా ఆ పెట్టుబడులను భారతదేశంలోనే పెట్టేవారు. తెలుగువాళ్లందరూ తెలుగు ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ రంగంలో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టారు. దానికి తగ్గట్టుగానే హైదరాబాదు, విశాఖ, తిరుపతి, గుంటూరు, అమరావతి తదితర అనేక ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం బాగా వర్ధిల్లింది. ఇప్పుడు తెలుగువారి 'రియల్' పెట్టుబడులను అమెరికానే ఆకర్షిస్తోంది. తెలుగువారు, భారతీయులు ఎక్కువగా ఉండే హ్యూస్టన్, ఆస్టిన్, డాలస్ తదితర ప్రాంతాల్లో స్థానిక రియల్ వ్యాపార దిగ్గజాలకు పోటీగా వీరి రియల్ పెట్టుబడులు సాగుతున్నాయి. డాలస్‌లో 15వేల ఎకరాలు, ఆస్టిన్‌లో 20 నుంచి 30 వేల ఎకరాలు, హ్యూస్టన్‌లో 10వేల ఎకరాలకు పైగా ఇవాళ తెలుగువారి చేతుల్లో ఉన్నాయి. నాష్ విల్, అట్లాంటా, తాంపా, ర్యాలీ, మయామి, బోస్టన్, ఫీనిక్స్ వంటి పెద్దనగరాలలో సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తెలుగువారు తమ సత్తా చూపుతున్నారు. గతంలో కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొందరు తెలుగువాళ్లు ప్రవేశించే ప్రయత్నం చేశారు. అయితే భారతీయులు డీల్ క్లోజ్ చేయరన్న ఒక అపప్రధ అమెరికా రియల్ రంగంలో ఉండేది. ఇప్పుడు భారతీయులు, ప్రత్యేకించి తెలుగువాళ్లు వేల ఎకరాలు కొంటూ రియల్ రంగంలో దూసుకుపోతూ ఉండడంతో అమెరికా వ్యాపార రంగంలో మన విలువ పెరిగింది. తెలుగువారి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది, అస్తిత్వం ఏర్పడింది. నిర్మాణ రంగంలో కూడా వీరి జోరు బాగుంది. గతంలో నిర్మాణం పూర్తయినవి ఒకటి రెండు యూనిట్లు కొనేవాళ్లు మాత్రమే ఉండేవాళ్లు. ఇప్పుడు వంద, రెండు వందల యూనిట్లు సొంతంగా నిర్మిస్తూ దూసుకుపోతున్నారు. గతంలో తెలుగువారి పెట్టుబడులు ఎక్కువగా స్వదేశంలో తెలుగు ప్రాంతాల్లోనే ఉండేవి. ప్రత్యేకించి రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ వైపు చాలా మంది దృష్టి సారించారు. హైదరాబాద్ రియల్ రంగంలో ఒక దశ సంతృప్త స్థితి వచ్చిందని భావించిన వారంతా కూడా అమరావతిలో రాజధాని అనే సంగతి వెల్లడైన నాటినుంచి ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు ఉత్సాహం చూపించారు. అమరావతిలో రాజధాని నిర్మాణం పనులు కొద్దికొద్దిగా అయినా సాగుతూ ఉంటే వీరి పెట్టుబడులు ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు, ఏపీలోని ఇతర ప్రాంతాలకు కూడా అనేకం వచ్చి ఉండేవి. ఒక అంచనా ప్రకారం, సుమారు నలభై యాభై వేల కోట్ల రూపాయల రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు అమెరికాలోని తెలుగువారు సిద్ధంగా ఉన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పరిస్థితి మొత్తం మారిపోయింది. మూడు రాజధానుల ఆలోచనను ముందుకు తీసుకురావడంతో, ఎన్నారైల్లో పునరాలోచన వచ్చింది. పెట్టుబడుల ప్రవాహం ఆగిపోయింది. ఆ మూడు రాజధానులు కూడా సందిగ్ధంలో పడిన తర్వాత, అసలు ఏపీలో ఏ ప్రాంతంలో భూములు కొనాలన్నా కూడా వెనుకాడడం మొదలైంది. దానికితోడు అప్పటికే భూములు కొన్న వారికి కూడా కొత్త భయాలు, ఇబ్బందులు ఎదురయ్యాయి. భూములు ఆక్రమణలకు గురికావడం, బెదిరింపులు, హఠాత్తుగా ఎవరో తెరమీదకు వచ్చి తమ భూములను అడిగిన ధరకు అమ్మాలని బలవంత పెట్టడం వంటి ఇబ్బందులు మొదలయ్యాయి. మొత్తంగా చూసినప్పుడు, భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడి అంటేనే అమెరికాలోని తెలుగువారు వణికిపోయే వాతావరణం ఏర్పడింది. తత్ఫలితంగానే, తమ వద్ద ఉన్న సంపదను ఎక్కడో ఒకచోట పెట్టుబడి పెట్టే ఆలోచనలో భాగంగా వారి దృష్టి అమెరికా రియల్ రంగంపై పడింది. అమెరికాలో ఇవాళ భారతీయుల, తెలుగువారి రియల్ ఎస్టేట్ వ్యాపారం ఈ స్థాయిలో వర్ధిల్లుతుండడానికి ప్రధాన కారణం ఏపీలో మారిన రాజకీయ స్థితి గతులే. నిన్నటి వరకు ఈ అస్థిరత, రాజధాని విషయంలో ముసుగులో గుద్దులాట లాంటి పోకడలతో స్తబ్ధంగా ఉండిపోయారు. కానీ.. ఇవాళ అమెరికాలో సమృద్ధిగా తమకు లాభసాటి వ్యాపార అవకాశాలను అందించినందుకు కృతజ్ఞతలు చెప్పుకుంటున్నారు. ఏపీ అభివృద్ధి మందగిస్తున్నదనే వేదన ఒక్కటే ఇప్పుడు వారికి మిగిలింది. అమరావతి రాజధానిగా స్థిరపడి, అభివృద్ధి జరుగుతూ ఉండిఉంటే.. ఎన్నారై పెట్టుబడులు అమరావతి పరిసర ప్రాంతాలతో పాటు, చాలా సహజంగా ఏపీలోని ఇతర ప్రధాన నగరాలకు కూడా వెల్లువెత్తి ఉండేవి. ఆ రకంగా, రియల్, నిర్మాణ, అనుబంధ రంగాలు గొప్పగా వర్ధిల్లుతుండేవి. కానీ, ఇప్పుడంతా స్తబ్ధతే ఆవరించింది. ఇష్టంతో నిమిత్తం లేకుండా అమెరికా రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి ప్రవేశించిన వారు కూడా ఇవాళ వేల కోట్ల రూపాయల పెట్టుబడులు, టర్నోవర్‌లతో దూసుకెళుతున్నారు. రానున్న దశాబ్ద కాలంలో, యావత్ అమెరికాలోని రియల్ ఎస్టేట్ రంగంలో తెలుగువారు చాలా కీలకమైన పాత్ర పోషించే అవకాశం ఉంది. ఒకటి రెండు నిర్ణయాలు కేవలం ఒక రాష్ట్రంలోనే కాదు, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో కూడా తెలుగువారి జీవన ముఖచిత్రాన్ని మార్చివేస్తుంటాయనడానికి ఇది చక్కని ఉదాహరణ!

## అక్టోబర్ విప్లవం.. భారత కార్మికవర్గం ముందున్న కర్తవ్యం




నూట ఐదు సంవత్సరాల క్రితం జరిగిన గొప్ప అక్టోబర్ సోషలిస్టు విప్లవం, ఒక శతాబ్దం క్రితం ఏర్పడిన సోవియట్ యూనియన్ ప్రపంచ చరిత్ర గతినే మార్చివేశాయి. నవంబర్ 7న ప్రారంభమైన అక్టోబర్ విప్లవం నూతన సమాజానికి నాంది పలికింది. ఒకరిని మరొకరు దోపిడీ చేయడం నుండి విముక్తి కలిగించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రామిక పీడిత ప్రజలలో ఆశను, విశ్వాసాన్ని కలిగించింది. ఎక్కడైతే ప్రజల శ్రమ గుర్తింపబడుతుందో, గౌరవింపబడుతుందో అక్కడ... శ్రమజీవులు, కర్షకులు, సామాన్య ప్రజలు సృష్టించిన సంపద...కొద్దిమంది వ్యక్తుల ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించబడదన్న విషయం నిరూపితమైంది. అక్టోబర్ విప్లవం వలన సోవియట్ యూనియన్‌లో పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, అనారోగ్యం మొదలైనవి అతి తక్కువ వ్యవధిలో నిర్మూలింపబడ్డాయి. అదే సమయంలో సైన్స్ అభివృద్ధి విషయంలో భారీ ప్రగతిని సాధించింది. అంతేగాక అత్యంత సంపన్నమైన, అత్యంత అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశమైన అమెరికాతో పోటీ పడేలా సోవియట్ యూనియన్ ఎదిగింది. శ్రామిక వర్గానికి, సామాన్య ప్రజలకు...అభ్యుదయ వాదులందరికీ అక్టోబరు విప్లవం స్ఫూర్తినిచ్చింది. నాడు బ్రిటిష్ వలసవాదం నుండి మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న సంస్థలు, శక్తులు సోవియట్ యూనియన్ విజయాల ద్వారా బాగా ప్రభావితమయ్యాయి. సోవియట్ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటం చూసి...స్వతంత్ర భారతం గురించిన వారి దక్పథం మరింత ప్రభావితమైంది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటింది. మత విభజన సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్న ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ హయాంలో మనం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాం. అంతేగాక ఎంతో కష్టపడి సాధించుకున్న హక్కుల మీద, ప్రజల ప్రయోజనాలపైన దాడి జరుగుతున్నది. బ్రిటిష్ పాలనను తలపించే పరిస్థితులకు ప్రజలు నెట్టివేయబడుతున్నారు. అక్టోబర్ విప్లవాన్ని స్మరించుకోవడం, అది సాధించిన ఘన విజయాలను గుర్తుచేసుకోవడం ఒక మొక్కుబడి కార్యక్రమంగా పరిగణించరాదు. మన దేశంతో సహా ప్రపంచంలోని శ్రామిక వర్గానికి ఇదొక సందర్భం కావాలి. ప్రపంచ గతిని మార్చిన సంఘటన నుండి పాఠాలు నేర్చుకుని...పాలక వర్గాలను ఐక్యంగా ఎదుర్కోవడానికి, వారిని ఓడించి దోపిడీ రహిత సమాజాన్ని సాధించడానికి దృఢ సంకల్పం తీసుకోవాలి. అది సాధ్యమేనని అక్టోబర్ విప్లవం రుజువుచేసింది. సోవియట్ యూనియన్ కుప్పకూలి దాదాపు మూడు దశాబ్దాలు అయింది. ఇది సోషలిజంకు పెద్ద ఎదురుదెబ్బ. సోవియట్ యూనియన్‌లో సోషలిస్టు వ్యవస్థ పతనం ఎంతోమంది సామాజిక స్థితి, జీవన ప్రమాణాల తీవ్ర క్షీణతకు దారితీసింది. ఆ తర్వాత వచ్చిన ఆర్థిక సంక్షోభాలు వలన పేదరికం పెరిగింది. మరణాలు, ఆత్మహత్యల రేటు పెరిగింది. 2020లో ఓ స్వతంత్ర సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం, 75 శాతం మంది రష్యన్లు "సోవియట్ యుగం అనేది రష్యా చరిత్రలో అత్యుత్తమ కాలం"గా భావించారు. సాధారణ పౌరులకు ఉన్నత స్థాయి శ్రేయస్సు, అవకాశాల పరంగా కూడా ఆ సమయం చాలా అత్యుత్తమమైనదని విశ్వసించారు. అయితే, సోవియట్ పతనం తర్వాత... పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాదం యొక్క కిరాయి రాతగాళ్లు...సోషలిజాన్ని ఎదుర్కొనే ఒక సిద్ధాంతంగా నయా ఉదారవాద విధానాన్ని ముందుకు తీసుకొచ్చారు. దీనిని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు డబ్ల్యు.టి.ఓ, ప్రపంచ బ్యాంకు, ఐ.ఎమ్.ఎఫ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లారు. దీనికి ప్రత్యామ్నాయం మరొకటి లేదని ప్రజలు విశ్వసించేట్టు చేశారు. 2007-2008 ఆర్థిక సంక్షోభం తర్వాత...అలాగే అప్పటి నుండి ఒకటిన్నర దశాబ్దాల కాలంలో ఏర్పడిన కోవిడ్ సంక్షోభం తర్వాత...ఈ నయా ఉదారవాద విధానం ఎటువంటి పరిష్కారం చూపలేకపోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థను మోసే పెద్దలు కూడా తోక ముడిచారు. నయా ఉదారవాదానికి నాయకత్వం వహించిన ఐ.ఎం.ఎఫ్ కూడా తన వైఫల్యాన్ని అంగీకరించింది. వృద్ధి ఉన్నప్పటికీ ఫలితాలు అనిశ్చితంగా ఉన్నాయని, పెరిగిన ఆర్థిక అస్థిరత, సంక్షోభాల కారణంగా అసమానతలు తీవ్రమయ్యాయని తన ఆన్‌లైన్ మ్యాగజైన్ 'ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్'లో పేర్కొంది. కోవిడ్ సమయంలో కార్మికులు, ప్రజలు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. ప్రజల ప్రాణాలను, జీవనోపాధిని పరిరక్షించడంలో అత్యంత ధనిక, శక్తివంతమైన అమెరికాతో సహా పెట్టుబడిదారీ దేశాలు విఫలం కావడాన్ని వారు స్పష్టంగా గమనించారు. ఈ కోవిడ్ వైరస్‌ను మొదట గుర్తించిన చైనాతో సహా సోషలిస్టు దేశాలు ప్రజల ప్రాణాలను, వారి జీవనోపాధిని సమర్థవంతంగా కాపాడాయి. అమెరికా విధించిన క్రూర ఆంక్షల కారణంగా ఇబ్బందులు పడుతున్న సోషలిస్టు దేశం క్యూబా... ప్రభుత్వ రంగంలో ఉన్న బలమైన ప్రజారోగ్య వ్యవస్థ ద్వారా కోవిడ్‌ను ఎదుర్కొని ప్రజలను, వారి ఉపాధిని కాపాడుకుంది. నయా ఉదారవాదం నేడు అప్రతిష్ట పాలైంది. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారు. అసమానతలు, ఉద్యోగ నష్టాలు, నిరుద్యోగం, వైద్య సదుపాయాల లేమి పెరగడానికి ఈ నయా ఉదారవాద విధానాలు దారితీశాయి. ఈ విధానాల వలన ట్రేడ్ యూనియన్ హక్కులపై దాడులు, పేదరికం పెరుగుదల, ఆకలి, పోషకాహార లోపం తలెత్తాయి. ప్రజలు ముఖ్యంగా యువత నయా ఉదారవాదాన్ని వ్యతిరేకించసాగారు. అంతేగాకుండా పెట్టుబడిదారీ విధానంపై వారికున్న భ్రమలు తొలగిపోయాయి. 18-24 ఏళ్ల మధ్య వయస్కులైన 54 శాతం మంది అమెరికన్లు తమ తమ రాజకీయ విశ్వాసాలు ఏవైనప్పటికీ పెట్టుబడిదారీ విధానంపై ప్రతికూలంగా ఉన్నారన్న 'యాక్సియోస్' సర్వే వివరాలను 'హెరిటేజ్ ఫౌండేషన్' పేర్కొంది. రెండేళ్ల క్రితం పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల 58 శాతం మంది అనుకూలంగా ఉన్నారు. ఇప్పుడు 42 శాతం మంది మాత్రమే అనుకూలమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్నారని చెప్పింది. నయా ఉదారవాద విధానాల వలన వారి జీవనోపాధి చితికిపోయినప్పటికీ, జీవన ప్రమాణాలు పడిపోయినప్పటికీ వారి చూపు సోషలిజం కోసం చేసే పోరాటాలపై మళ్లడం లేదు. కానీ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రత్యామ్నాయం కోసం పోరాటాలు చేస్తున్నారు. ఈ నయా ఉదారవాద విధానాల వలన ఏర్పడిన ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రాథమిక హక్కులు - సంక్షేమ ప్రయోజనాలపై దాడులు మొదలగు సమస్యలపై నిరంతరం పోరాటాలు జరుపుతున్నారు. ప్రత్యామ్నాయ విధానాలు అవలంబిస్తామని వాగ్దానం చేసిన కొన్ని లాటిన్ అమెరికా దేశాల్లో ప్రగతిశీల ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. మన దేశంలోనూ భారీ పోరాటాలు జరిగాయి. రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక రైతు పోరాటం...ఆ మూడు చట్టాలను మోడీ ప్రభుత్వం వెనక్కి తీసుకునేలా చేయగలిగింది. ఉమ్మడి ట్రేడ్ యూనియన్ వేదిక పిలుపు మేరకు గత రెండేళ్లలో మన దేశంలోని కార్మిక వర్గం మూడు సార్వత్రిక సమ్మెలు చేసింది. 2020లో రెండు సమ్మెలు జరిగాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించిన సమయంలో ఒకటి, అలాగే 2022 మార్చిలో ఒక సమ్మె జరిగాయి. దాదాపుగా శ్రామికులందరూ ఈ సమ్మెలలో పాల్గొన్నారు. ఈ సమ్మెలన్నీ నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా జరిగాయి. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ నయా ఉదారవాద విధానాల వల్లనే తమ జీవన పరిస్థితులు దుర్భరమయ్యాయని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ఉద్యోగ నష్టాలు, ఉపాధి అవకాశాలు లేకపోవడం, పని ప్రదేశాల్లో పరిస్థితులు దిగజారడం, వ్యవసాయ సంక్షోభం వలన రైతుల మరియు కూలీల ఆత్మహత్యలు పెరగటం...వంటివన్నీ జరుగుతున్నాయని మన దేశంలోని కార్మిక వర్గం ఇంకా గుర్తించడం లేదు. ప్రజలు తమ నిజమైన శత్రువులైన నయా ఉదారవాద విధానాలను, దోపిడీపై ఆధారపడిన పెట్టుబడిదారీ వ్యవస్థను గుర్తించకుండా ఉండేలా కేంద్రంలో మోడీ నేతృత్వంలోని పాలక వర్గాలు సమర్థవంతంగా వ్యవహరిస్తున్నాయి. మన ప్రజలు, కార్మికులు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడినప్పుడు బిజెపి రాజకీయ, సైద్ధాంతిక గురువైన ఆర్ఎస్ఎస్ బ్రిటిష్ వారి కొమ్ము కాసింది. ఇప్పుడు బిజెపి వారు (మన పాలక వర్గాలు) అమెరికా సామ్రాజ్యవాద కొమ్ము కాస్తున్నందున దేశంలో నయా ఉదారవాద విధానాలు మరింత వేగంగా అమలు చేయబడుతున్నాయి. ఈ శక్తులు మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని ద్వేష భావాన్ని పెంచుతూ సమాజాన్ని మత ప్రాతిపదికన విభజించాలని చూస్తున్నాయి. స్వతంత్ర పోరాట సమయంలో ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన రాజ్యాంగం స్థానంలో ... దళితులను, గిరిజనులను, స్త్రీలను అణగదొక్కాలని చూసిన మనుస్మృతిని తీసుకురావాలని చూస్తున్నాయి. బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్ సంస్థలు, వ్యాపార సంస్థలు అండగా నిలుస్తున్నాయి. దేశంలోని నిరసన స్వరాలను అణచివేసేందుకు బిజెపి ప్రభుత్వం అన్ని రకాల అస్త్రాలను ఉపయోగిస్తోంది. ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కులపై దాడి జరుగుతున్నది. పార్లమెంటరీ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారు. ప్రజలు ఐక్యతను, ఐక్య పోరాటాలు దెబ్బ తీసే చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో సిఐటియు, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు ఆధ్వర్యంలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు నిర్వహించిన ఉమ్మడి జాతీయ మహాసభ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. దేశ రాజధానిలో 2023 బడ్జెట్ సమావేశాల సందర్భంగా భారీ ప్రదర్శనకు పిలుపునిచ్చింది. దీనికోసం దేశ నలుమూలలా ప్రచారం చేయాలని నిర్ణయించింది. నయా ఉదారవాద విధానాల దుష్ఫలితాలను తిప్పికొట్టాలని, అదే సమయంలో ప్రజల ముందు ప్రత్యామ్నాయ విధానాలను వుంచాలని ఐక్యవేదిక పిలుపునిచ్చింది. సామాన్య ప్రజలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, శ్రామిక వర్గాల ద్వారానే మన సమాజం యొక్క సంపద సృష్టించబడింది. శ్రమ దోపిడీ చేసే పెట్టుబడిదారీ వ్యవస్థ వలన ఇబ్బంది పడుతున్న వీరంతా ఉమ్మడి పోరాటాల ద్వారానే ఈ విధానాలను తిప్పికొట్టి ప్రత్యామ్నాయ విధానాలను తీసుకురాగలరు. వ్యవస్థాగత సంక్షోభంలో ఉన్న దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థను మార్చాల్సిన అవసరం గురించి మన కార్మిక వర్గానికి, అలాగే కర్షకులకు అవగాహన కల్పించాలి. ఈ కర్తవ్య సాధనకు ఐక్య పోరాటాలను ముందుకు తీసుకువెళ్ళే విధంగా...అక్టోబర్ మహా విప్లవం స్ఫూర్తితో కార్మిక వర్గాన్ని సిద్ధం చేయాలి.

## మట్టి మనిషి

వాడెళ్లేచోట
పుడమి పచ్చరంగేస్తుంది
వాడు నడిచేచోట
ధాన్యపు గింజలు మురిసిపోతున్నాయి
వాడడుగేసే ప్రాంతమంతా
పిట్టలు సందడిచేస్తున్నాయి
వాడు తిరిగేచోట
కూడుకి లోటు తెలియని మనుషులున్నారు

వాడి దేహం చుట్టూ పీక్కుతినే
అవినీతి లేదు
ఒంటినిండా సూదులతో పొడిచి
గందరగోళం చేసే సమస్యల్లేవుఊ

అతనిప్పుడు మనసు నిండా
తృప్తిని కప్పుకున్నాడు
అతనిప్పుడు



స్వేచ్ఛని పరిచే పరదా అయ్యాడు
మనుషుల్ని మరింత బతికించే
లోక అంబాసిడరయ్యాడు !

...

రాత్రొచ్చిన కలని వెత్తుక్కుంటూ వెళ్ళా
తూర్పు పొలంలో
కలుపు మొక్కల్ని పీకుతూ కనిపించాడు
అన్నపూర్ణ పుత్రుడు
అలియాస్ మట్టిమనిషి!
ఈ కల నిజమైతే ఎంత బాగుణ్ణు !

**- అడ్దూరి**

## జ్ఞాపకాలు మరుగున పడిపోవు

ఒక్కొక్క జ్ఞాపకం ఒక్కొక్క సందర్భం
అనేక సందర్భాల్లో అనేక ఘటనల
సారాంశం
ఆనందాల సాగరం
విషాదాల విజయాన్ని సర్దుకొని
ప్రపంచం ఒక విలక్షణ మార్గదర్శి
ప్రపంచం ఒక దిక్సూచి
ప్రపంచం ఒక విజ్ఞాన వేదిక
ప్రపంచం ఒక విస్తృత వాహిక

జీవితాన్ని శాసించేది సంపద
జీవితం అనేక అనేక ఆటుపోట్ల మధ్య
నిరంతరం సాగిపోవడమే
మానవ జీవితానికి ఒక గమనం ఒక
గమ్యం
నూతన విలువలను ప్రతిపాదించడమే
మానవీయమూర్తుల ఆకాంక్ష
అంతిమ విజయం నిరంతర ప్రగతి పథం



**- డాక్టర్ సిహెచ్ ఆంజనేయులు**

## స్పందన కార్యక్రమంలో ఆర్డిఓ రవీందర్రావు



నందిగామ నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్య క్రమం ప్రతి సోమవారం జరుగుతున్నది అదే క్రమంలో ఈ సోమవారం కూడా స్పందన కార్యక్రమం స్థానిక ఆ ర్డిఓ ఆఫీస్ నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రావు పాల్గొని ప్రజల నుంచి వస్తున్న అ ర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మొత్తం 6 స్పందన అర్జీలు వచ్చి ఉన్నవి అ ర్జీలు అన్ని ల్యాండ్ సమస్యల గురించి వచ్చినవని సా ధ్యమైనంత త్వరగా వీటిని పరిష్కరిస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది ప్ర జలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాలు బ్రోచర్స్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి:పట్ట ణంలో ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు జర గబోయే జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో జగన న్న క్రీడా సంబరాల బ్రోచర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్ర భుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ స భ్యులు సామినేని ఉదయభాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఉదయభానుమాట్లాడుతూ పట్టణంలోని ఏపీజే అబ్దుల్ కలాం ఇండోర్ స్టేడియం నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలు ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగనున్నాయని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో జగనన్న క్రీడా సంబరాలకు 17 సం వత్సరాలు పైబడిన పురుషులు,స్త్రీలు ఎవరైనా సరే ఉ త్సాహంగా ఉన్నవారు కబడ్డీ,వాలీబాల్,క్రికెట్,షటిల్ బ్యాట్మెన్ లాంటి క్రీడలకు పేర్లు నమోదు చేయించు కోవచ్చని తెలిపారు.నియోజకవర్గస్థాయిలో గెలుపొం దిన విజేతలను జిల్లా స్థాయిలోనూ ఆడించి ఆ తర్వా త జిల్లా స్థాయిలో గెలిచిన విజేతలు మరల రాష్ట్రస్థా యిలోనూ ఆడించి చివరకు డిసెంబర్ 21వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆరోజు రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విజేతలకు 50 లక్షల రూపాయలు ప్రైజ్ మనీ ని కూడా అందడం జ రుగుతుందని తెలిపారు, కావున క్రీడల్లో ఉత్సాహవం తులైన యువతీ యువకులు ఎవరైనా ఉ ంటే జగ న న్న క్రీడా సంబరాలు మండల ఇంచార్జ్ శ్రీనివాస్ 70 13419902,గంట వెంకటేశ్వర్లు 9948225132 లను సంప్రదించవచ్చునని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారం లో మిగతా జిల్లాల కన్నా పల్నాడు జిల్లా అధికారులు ఆదర్శంగా పనిచేయాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి




పల్నాడు జిల్లా, నరసరావుపేట . నవంబరు, 7. (ప్రజా పాలన ప్రతినిధి: )ప్రజా సమస్యల పరిష్కారంలో మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలిచే ప్రతీ అధికారి పని చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సూచించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ (స్పందన) కార్యమాన్ని నిర్వహించారు. సుమారు 175 మంది ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో జిల్లా కలెక్టర్ కు అంద జేశారు. జిల్లా నలు మూలాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు స్పందన కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల ను స్వీకరించి సంభందిత అధికారులకు వాటిని అందజేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, భవన నిర్మాణ కార్మికులు పలు సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ప్రజా ఫిర్యాదుల ను సకాలంలో పరిష్కరించని అధికారుల పై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ శివ శంకర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుపై అగంతకుడు రాయి విసిరిన ఘటనపై గవర్నర్ కుఫిర్యాదు చేసిన తెదేపా బృందం





విజయవాడ నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి:ఈనెల 4వ తారీఖున మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణంలో రోడ్ షో మరియు బహిరంగ స భ నిర్వహించిన విషయంవిదితమే. ఈ రోడ్ షోలో ఒ క అగంతకుడు చంద్రబాబు నాయుడు మీద రాయివి సిరాడు అది ప్రమాదవశాత్తు ఆయన వ్యక్తిగత రక్షణ సిబ్బంది మీద పడి కొద్దిపాటి గాయానికి గురైనాడుఈ సంఘటనపై తెదేపా నాయకులు బగ్గుమన్నారు ఈ ఘటనపై మరుసటి రోజ నందిగామ పట్టణంలోని డి ఎస్పి కి సిఐ కి ఫిర్యాదులు అందజేసిన ఇంతవరకు ఎ లాంటి చర్యలు తీసుకోకపోవడం పై ఆగ్రహించిన తెదే పా నాయకులు మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌ మ్య సోమవారం మరి కొంతమంది తెదేపా నాయకు లతో అనగా శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వర్లరామ య్య తదితరులతో గవర్నర్ కి ఫిర్యాదును అందజేసి అనంతరం పత్రికా ముఖంగా మాట్లాడారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూజనసందోహం చూసి త ట్టుకోలేక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అనుచరులతో నారా చంద్రబాబునాయుడుపై ఉద్దేశపూర్వకంగానే దాడిచే శారన్నారుఇది చాలా దురదృష్టకర సంఘటన ఏ రో జైతే మేము చంద్రబాబు సభను ఏర్పాటు చేసుకోవా లని మేమందరము సమావేశం అయ్యామో ఆ రోజు నుంచి కూడా నందిగామ లోకల్ ఎమ్మెల్యే గాని ఎమ్మె ల్సీ గాని ఈ సభని అడ్డుకోవాలని అనేక ప్రయత్నాలు చేశారన్నారునందిగామలో కూడా భారీ జన సందో హం బయటకు వచ్చి ఆయనకు మంగళహారతులు పడుతుంటే తట్టుకోలేక లోకల్ ఎమ్మెల్యే గాని ఎమ్మె ల్సీ గాని వాళ్ళ ముఖ్య అనుచరులను పంపించి ఈ విధంగా దాడి చేయించడం దురదృష్టకర సంఘటన అన్నారుఒక జెడ్ ప్లస్ క్యాటగిరి వ్యక్తి మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు మీద దాడి చేస్తే ఒక చిన్న సం ఘటన వలె పరిగణించారుగవర్నర్ కి ఒక ప్రజెం టేష న్ ఇచ్చాం తప్పకుండా గవర్నర్ మాకు న్యాయం చే స్తారని మేము ఆశిస్తున్నాం భవిష్యత్తులో తప్పకుండా ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు. రానున్నది తె లుగుదేశం ప్రభుత్వమే కాబట్టి మేమందరం కూడా ఈ రోజు మా పట్ల మీరు ఎలా వ్యవహరించారో మీ పట్ల కూడ తిరిగి మేము అలానే వ్యవహరిస్తామని హెచ్చ రించారు.

## రాష్ట్రంలో ప్రజారంజక పాలన: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని 8 వ వార్డు లో సోమవారం ఉ దయం "గడ పగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం"లో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథ కాలను – పనితీరును వివరించారుఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతుందని , ప్రతి హామీ అమలు చేస్తూ ప్రజలకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా నిలుస్తు న్నారని తెలిపారు , ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెర వేర్చడంతో పాటు ప్రజలకు పాలనా ఫలాలు అందు తున్న తీరు తెలుసుకున్నారు ,ఇంకా సమస్యలు ఉం టే పరిష్కారానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారని ప్రజలతో నాయకులు, అధికారులు మమేకం కావడ మే ముఖ్య ఉద్దేశమన్నారు ,అవినీతికి తావులేని పా లతో ప్రజలకు మేలు జరుగుతుంటే ప్రతిపక్షాలు స హించలేకపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు ,ప్ర భుత్వంపై బురద చల్లి ప్రయోజనం పొందాలని కు యుక్తులు పన్నుతున్నాయని –ప్రజలకు మంచి చేయ డమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు ,ఎన్ని అ వంతరాలు ఎదురైనా రాష్ట్ర అభివృద్ధికి –ప్రజా సంక్షే మానికి సీఎం కట్టుబడి ఉన్నట్లు చెప్పారు.ఈ కార్య క్రమంలో నగర పంచాయతీ కమిషనర్, ఏఈ, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పా ర్టీ నాయకులు, వాలంటీర్లు ,సచివాలయ సిబ్బంది ,ప లు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: పట్ట ణం 4వ సచివాలయం 12వ వార్డ్ ధనంబోర్డు నందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారు లకు వివరిస్తూ వారికి ఇతర సమస్యలను ఉంటే అ డిగి తెలుసుకుని అధికారుల సమక్షంలోనేశాసన సభ సభ్యులు సామినేని ఉదయభాను పరిష్కరిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అ భివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు, ప్ర భుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయి అని, అవినీతికి అక్రమాలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా బటన్ నొక్కి డెబిట్ ద్వారా లబ్ధిదారులకు పథకాలు అందజే స్తున్నారని తెలిపారు,దీని ద్వారా రోజుల తరబడి అ ధికారుల చుట్టూ లబ్ధిదారులు తిరగకుండా పారదర్శ కమైన పాలనను అందించాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు అదేవిధంగా స్థానికులు పలు సమస్య లను నా దృష్టికి తీసుకొని రాగా పైపులైను మరియు బోర్లు మరమ్మత్తులు,డ్రైన్లు ఏర్పాటుకు సంబంధిత అధికారులను తెలిపి,త్వరితగతన సమస్యలను పరి ష్కరించాలని అధికారులను ఆదేశించారు.అలాగే ని రం తరం వెలుగుతున్న వీధిలైట్లు పరిశీలించడంతో అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది తె లిపారు,విద్యుత్తు వృధా చేయకుండా రాత్రి మా త్ర మే వెలిగేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికా రులను ఆదేశించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవానీ ప్రసాద్,వివిధ గ్రామాల ముఖ్య నాయకులు,అ ధికారులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్స్ తదితరు లు పాల్గొన్నారు.

## సకాలంలోనే ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశాం: ఏపి వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఇటీవల పాఠ్య పుస్తకాల ముద్రణ, సరఫరాకు సంబంధించి వచ్చిన కథనాలు సత్యదూరమని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.వి.సూర్యనారాయణ, కె.మధుసూధనరెడ్డి అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారుల సహకారంతో, వారి పర్యవేక్షణలో ముద్రణ, సరఫరా పక్క రాష్ట్రాల కంటే ముందుగానే పాఠశాల విద్యార్థులకు అందజేశామన్నారు. అదేవిధంగా 2022-23 సంవత్సరానికిగాను ప్రభుత్వమే పేపర్ పంపిణీ చేసి ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ళ పుస్తకాల ముద్రణ చేయించి అతి తక్కువ ధరకే విద్యార్థులకు కూడా సరఫరా చేసినట్లు చెప్పారు. పుస్తకాల ముద్రణకు వినియోగించే కాగితపు ధర గతం కన్నా ప్రస్తుతం హెచ్చుస్థాయిలో పెరిగినప్పటికీ ప్రభుత్వం కాగితపు ఉత్పత్తిదారులతో సమావేశం నిర్వహించి వీలైనంత తక్కువ ధరకు కాగితాన్ని కొనుగోలు చేయడం ద్వారా మధ్యతరగతి కుటుంబాలపై భారం పడకుండా చూడడం అభినందనీయమన్నారు. విద్యార్థుల పాఠ్య పుస్తకాల కొనుగోలు అంశంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ప్రశంసనీయమని పేర్కొన్నారు. సమావేశంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బీమిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మైనేని సత్యనారాయణ, జాయింట్ సెక్రటరి జాస్తి నాగేశ్వరరావు, కోశాధికారి బి.ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల నూతన కార్యవర్గంకు అభినందనలు తెలిపిన షమ్మి



సత్తెనపల్లి ప్రజాపాలన : సత్తెనపల్లి పట్టణ సచివాలయాల నూతన కార్యవర్గం ఇటీవలే ఏర్పాటు అయ్యింది.ఈ కార్యవర్గం సోమవారం నాడు మునిసిపల్ కమిషనర్ షమ్మిను ఆయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం దుశాలువాతో ఘనంగా సత్కరించిన సచివాలయ నూతన కార్యవర్గం..యూనియన్ లోని ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియచేసిన కమిషనర్గౌరవ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన సచివాలయలు ద్వారా ప్రతి పౌరుడికి,అర్హులందరికీ ప్రతి సేవ మీ ద్వారా అందాలనే ఉద్దేశంతో ఇంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.వృత్తి పట్ల బాధ్యతగా, జవాబుదారితనంగా వ్యవహరించాలని,నూతనంగా ఏర్పాటు ఐన కార్యవర్గంకు తెలిపారు.

## కార్తీక సోమవారం సందర్భాన అనాధ పిల్లలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం




రాజుపాలెం ప్రజా పాలన:కార్తిక సోమవారం సందర్భంగా కోటనెమలిపురి వైయస్సార్ పార్టీ నాయకులు బాసు రమణారెడ్డి గారి ఆర్థిక సహకారంతో రాజుపాలెం మండలం వీరమ్మ కాలనీ లో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో సోమవారం మధ్యాహ్నం పూట అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు రమణారెడ్డి తండ్రి బాసు సుబ్బారెడ్డి బాసు రమణారెడ్డి కుమారులు బాసు యోగేంద్ర రెడ్డి బాసు పెరుమళ్లరెడ్డి మరియు, ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## వై.కొత్తపల్లి గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండేటి

పి. గన్నవరం:నవంబర్07, ప్రజాపాలన ప్రతినిధి: పి గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు ఈరోజు పి. గన్నవరం మండలం వై.కొత్తపల్లి, గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. ముందుగా ఉదయం పి.గన్నవరం మండలం ఊడిమూడి గ్రామపంచాయతీ వద్ద జలజీవన్ మిషన్ నిధులతో ఇంటింటికి మంచినీరు అందించే, కార్యక్రమంలో భాగంగా నూతనంగా పైపులైన్లు వేయుటకు ఎమ్మెల్యే



కొండేటి భూమి పూజ చేస్తారు. తదుపరి సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకుఒకటవ రోజు, వై.కొత్తపల్లి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వై కొత్తపల్లి గ్రామంలో ప్రతి గడప-గడపకు వెళుతూ ఈ మూడున్నర సంవత్సరాలలో వారికి ప్రభుత్వం తరపున మంచి వచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, వారికి అవసరమైన, అవసరాలను తెలుసుకుంటూ .. వాటికి పరిష్కార మార్గము తీర్చే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించేవారు. ఈ విధంగా ఈరోజు సోమవారం వై కొత్తపల్లిగ్రామం లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఒకటో రోజు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొల్లే సూర్యనారాయణ, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క వెంకటేశ్వరరావు , కార్యదర్శి దోమ్మెటి దుర్గారావు, మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు తోలేటి బంగారు నాయుడు, గ్రామ ఉపసర్పంచ్ మంగా శ్రీను , మరియు జడ్పిటిసిలు, ఎంపీపీలు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ లు డైరెక్టర్స్ ఎంపిటీసీలు, సర్పంచులు, మండల గ్రామస్థాయి పార్టీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు సిబ్బంది పాల్గొన్నారు.




# ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ పథకాలు కు ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్: నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి)ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ పథకాల ను ప్రజలకు అందినస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 1వ వార్డ్ లో నాలుగో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నరసరావుపేట పట్టణంలోని 01వవార్డ్ చంద్ర బాబు నాయుడు కాలనీలోని పర్యటించారు. వరుసగా నాలుగో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డ్ కు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి వార్డ్ వాసులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అభిమాన నేతపై ప్రజలు పూల వర్షం కురిపించి.. మంగళ హారతులతో తమ ప్రేమను తెలియజేశారు. మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. వార్డ్ లో నూతనంగా సీసీ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అడిగిన వెంటనే తమ ప్రాంతంలో వీధి బల్బులు ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే కి వార్డ్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 27 లక్షల రూపాయలతో సచివాలయాన్ని ఏర్పాటు చేశామని 11 లక్షల రూపాయలతో సిసి రోడ్లు సైడ్ కాలువ నిర్మించామని తెలిపారు వార్డులో ఇల్లు లేని నిరుపేదలకు ఎల్లవట్టాలు మంజూరు చేసి జగనన్న కాలనీలో ఉచితంగా ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు వార్డులో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు అమ్మ ఓడి, ఆసరా, విద్యా జీవన వంటి పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. వాటిలో ఏ సమస్య వచ్చిన తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు అధికారులు చెప్పగానే పనిచేస్తున్నారని వాలంటీ వ్యవస్థ చాలా బాగా పనిచేస్తుందని అన్నారు రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెన్ పార్టీని అందరం కలిసి గెలిపించుకోవాలని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చూడాలని ప్రజల కోరుకుంటున్నారని అన్నారు ముస్లిం మైనార్టీ వర్గాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉన్నారని తెలిపారు ముస్లింలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎక్కడ వెనుకడుగు వేయలేదని అన్నారు కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ప్రతి వార్డులోనూ గ్రామంలో గడప వద్దకే పాలను తీసుకొచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ప్రతి వార్డులోనూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెన్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



**ప్రజాపాలన న్యూస్ ఏర్పేడు ప్రతినిధి. పూతలపట్టు-నాయుడుపేట వెళ్ళే జాతీయరహదారిలో ఏర్పేడు కూడలిలో మెట్రో ఎక్స్ప్రెస్ బస్ ఇంజన్లో సాంకేతిక కారణాలవలన బస్ ఆగిపోయింది. అందుకుగాను ట్రాఫిక్ జామ్ అయ్యింది.**

## ఆర్ అండ్ ఆర్ కాలనీ వన సమారాధన కార్యక్రమం



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి : తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామ పంచాయితీ ఆర్ అండ్ ఆర్ కాలనీలో సోమవారం నాడు స్థానిక కోదండ రామాలయం వద్ద సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి స్థానిక శాఖా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబు మాట్లాడుతూ 13బి11బి22 తేదీ ఆదివారం నాడు వీరలంక పల్లి నుండి అచ్యుతాపురం వెళ్లే మార్గంలో ఉన్న గోశాల సంయుక్త శ్రీ పాండురంగ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సమితి సంకల్పంతో శ్రీమతి రమాదేవి రవి పుణ్య దంపతులు ఆర్థిక సహాయంతో విష్ణు సహస్రనామ పారాయణ హరినామ సంకీర్తన సహిత వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ ప్రాచీన కళలను ప్రోత్సహించడంలో భాగంగా కూచిపూడి, భరతనాట్య కళా ప్రదర్శనతో పాటు మహిళా సంబంధిత ఆటల పోటీలు మరియు యువతలో భక్తి పెంపొందించే దిశగా పోతన గారి భాగవత పద్యాలాపన పోటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి గోకవరం మండలంలో ఉన్న మన సమితి సభ్యులు, అన్ని సత్సంగాల సభ్యులు, హిందూ ధర్మ ప్రియులు సకుటుంబ సపరివార సమేతంగా హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సత్యనారాయణ, కందుల శ్రీ రామారావు, కొరిపిల్లి అప్పలస్వామి, పిల్లంగోరు పాపారావు, కరిబండి వెంకటేశ్వరరావు, శిద్ధా వాసు, అడబాల నూకరాజు, చింతల మల్లేశ్వరరావు, కరిబండి వినోదు, తదితరులు పాల్గొన్నారు.

## జెసి ప్రభాకర్ రెడ్డి ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండించిన ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 7 ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ వి.ఎస్.దివాకర్ విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ "జెసి ప్రభాకర్ రెడ్డి", ప్రవర్తించిన తీరు, దౌర్జన్య ప్యూరితంగా వ్యవహరించడం పై ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జాయింట్ అక్షన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది అని అన్నారు. సోమవారం కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ సదరు సంఘటన పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు, సదరు వ్యక్తిని, వెంటనే అరెస్ట్ చేయాలని కోరినారు, ఐఏఎస్ అధికారులకు రక్షణ లేకపోతే, సాధారణ ఉద్యోగులకు రక్షణ ఎక్కడ ఉంటుందిఅనే ప్రశ్న తలెత్తుతుందని అన్నారు, ఎట్టి పరిస్థితుల్లో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్తామని ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా రాష్ట్రంలో ఉన్న రెవెన్యూ ఉద్యోగులు కచ్చితంగా పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బి సుగుణ, కోకన్వీనర్ ఎస్ వెంకటేశ్వరరావు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి రవీంద్ర రాజు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు ఎన్ పెద్దన్న, తదితరుల పాల్గోని సంఘటనను తీవ్రంగా గా ఖండించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా కర్తవ్యం: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి.): ప్రజా సమస్యల పరిష్కారమే మా కర్తవ్యం అని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి స్పందనా కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుండి 63 ఫిర్యాదులు అందాయి. వీటిలో కుటుంబ మరియు ఆస్తి తగాదాలకు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయని, వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించడం జరిగినది. పల్నాడు జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికై మా పోలీస్ వారు ఎల్లవేళలా అందుబాటులో ఉన్నారని, ఆపదలో ఎవరికి ఏ సహాయం కావాలన్న డయల్ 100 కి గాని, దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో గాని సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి, నరసరావుపేట, గురజాల మరియు దిశా డిఎస్పీలు విజయభాస్కర రెడ్డి ,విజయభాస్కర రావు , రవిచంద్ర లు, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గుడివాడ పట్టణంలో భక్తిశ్రద్ధలతో జరుగుతున్న రెండో కార్తీక సోమవార పూజలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 07: పట్టణంలోని శైవ క్షేత్రాల్లో కార్తీక సోమవారం పూజలువేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. తెల్లవారుజాము 4 గంటల నుండే వేలాదిగా భక్తులు దేవాలయాలకు చేరుకొని స్వామివారిని దర్శించుకుంటూ, అభిషేకాలు నిర్వహించారు. పుణ్య స్నానాలు ఆచరించిన మహిళా భక్తులు కార్తీకదీపాలు వెలిగిస్తూ తమ మొక్కులను చెల్లించుకున్నారు. గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానానికి వేలాదిగా వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసామని దేవస్థాన ఇఓ నటరాజన్ షణ్ముగం తెలిపారు.

## గణపవరం లో రూ.16.55 కోట్ల సంక్షేమ సాయం



రాజుపాలెం (గణపవరం) ప్రజాపాలన: గణపవరం గ్రామంలో (రెండు సచివాలయాల పరిధిలో ) గత మూడేళ్లలో రూ.16.55 కోట్ల సంక్షేమ సాయం అందించామని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్ర జలవనరుల శామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం గణపవరం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ముద్రించిన కరపత్రాలు అందించి సంక్షేమ పథకాల లబ్దిపై అడిగి తెలుసుకున్నారు వాలంటీర్ల సేవలను ఆరా తీశారు. గ్రామంలో జరిగిన లబ్ధి , అభివృద్ధి పథకాల గురించి ఆయన వివరించారు.

**రూ .16.55 కోట్ల సంక్షేమ సాయం**

రైతు భరోసా ద్వారా 1144 మందికి రూ.3.19కోట్లు, అమ్మఒడి ద్వారా 621 మందికి రూ. 1.60 కోట్లు, ,వైఎస్ఆర్ చేయూత ద్వారా 317 మందికి రూ. 95.93 లక్షలు,, జగనన్న తోడు ద్వారా 44 మందికి రూ. 7.70 లక్షలు ,వైఎస్ఆర్ ఆసరా ద్వారా 887 మందికి రూ.1.54 కోట్లు, డ్వాక్రా సున్నా వడ్డీ రుణాల ద్వారా 1292 మందికి రూ.13.30 లక్షలు, క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా 780 మందికి రూ.12.12 లక్షలు, కాపు నేస్తం ద్వారా 170మందికి 1.07 కోట్లు, వాహన మిత్ర ద్వారా 20 మందికి రూ.5.40లక్షలు, విద్యా దీవెన ద్వారా 345 మందికి రూ.97 .80 లక్షలు, వసతి దీవెన ద్వారా 204 మందికి రూ.21 .02 లక్షలు, వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 994 మందికి 6.66 కోట్లు, సంక్షేమ సాయం అందించామన్నారు.

**శాశ్వత వనరుల కల్పన**

నాడు నేడు పథకం ద్వారా స్కూల్ అభివృద్ధికి రూ.1.94 కోట్లు ,గ్రామంలో ఉపాధి హామీ ద్వారా సచివాలయం, రైతు భరోసా కేంద్రం , మిల్క్ యూనిట్ల భవనాల నిర్మాణానికి కి 1.72 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న 2 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు సైడ్ రైన్లు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, సర్పంచ్ గనుపల్లి వెంకటరమణ , ఎంపిటిసి మంచు నందనం, నాయకులు మద్రి సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి , అచ్యుత శివప్రసాద్ , తోట లక్ష్మీనారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ శివారెడ్డి, పలు శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు ఉన్నారు

## షోడశ దత్తక్షేత్ర పాదయాత్రకు మల్లాది విష్ణుకి ఆహ్వానం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణుని అవధూత దత్తపీఠం ట్రస్ట్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 14, 15, 16 వ తేదీలలో మచిలీపట్నం నుంచి విజయవాడ వరకు జరుగు షోడశ దత్తక్షేత్ర పాదయాత్రలో పాలుపంచుకోవలసిందిగా కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రభకాలనీలోని జనహిత సదనములో ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ యాత్ర శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారు ప్రతిష్ఠ చేసిన 16 దత్త క్షేత్రాల మీదుగా సాగుతుందని సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి తప్పక విచ్చేసి స్వామి వారి దివ్య ఆశీస్సులు అందుకోవాలని కోరగా హాజరవుతానని మల్లాది విష్ణు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అవధూత దత్తపీఠం ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్, కృష్ణప్రసాద్, గిరి ఉన్నారు.

## నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశలను కల్పిస్తున్న ఎన్ఆర్ఐ టీడీపి సెల్: కృతజ్ఞతలు తెలిసిన ధనుంజయ గోపి

రాజుపాలెం ప్రజాపాలన: రాజుపాలెం మండలం లోని అనుపాలెం గ్రామంలో స్థాపించిన మదర్ ఫాదర్ మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ వేముల ధనుంజయ గోపి సోమవారం రోజు మీడియా సమావేశంగా మాట్లాడుతూ చదువు పూర్తి చేసుకొని ఖాళీగా ఉంటున్న నిరుద్యోగ యూవతకు ఉద్యోగ అవకాశం కలిపించే విధంగా కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు టెక్నికల్ స్కిల్స్ ఉచితంగా ఎన్ఆర్ఐ టీడీపి సెల్ తరపున మంగళగిరి లోని టీడీపి ప్రధాన కార్యలయంలో నేర్పిస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ తాను కూడా ఆ క్లాసులకు వెళ్తున్నాను అని బాగా నిర్వహిస్తున్నారు అని ఇలాంటి గొప్ప అవకాశం ప్రతి ఒక్కరికి కూడా ఉపయోగ పడుతుంది అని డిగ్రీ మరియు పీజీ చదువుకోని ఖాళీగా ఉన్న యూవత క్లాసులకు రావాలి అనుకుంటే వివరాలకే మంగళగిరి లోని టీడీపి ప్రధాన కార్యలయుని సంప్రదించవచ్చు అని అన్నారు.

## రంప యర్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూలు విద్యార్థులు ఎంపిక



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో జరిగిన జిల్లా సెలెక్షన్ లో రంప యర్రంపాలెం జిల్లా పరషత్ హై స్కూలు విద్యార్థులు ఎంపిక అయ్యారు గేమ్స్ భాగంలో బ్యాడ్మింటన్ అండర్ 14లో సింగిల్స్ కాకర వెంకట అర్జున్. అండర్,17 సింగిల్స్ లో తాడేపల్లి చర్ణ కార్తిక్ ? వాలీబాల్ లో ముఖేష్ ,శర్ణ కార్తిక్? .కబడ్డీ లో క్రాంతి కోచ్, పి.ఈ.టీ విజయ్ కుమారి మేడమ్ అధ్వర్యంలో ప్రాక్టీస్ చేసి సెలెక్షన్ కి వెళ్లి సెలెక్ట్ అవ్వడం జరుగిద్ది దీనికి సహకరించిన , హెడ్ మేడమ్ ప్రమీలారాణి మరియు స్కూల్ ఉపాధ్యాయుని గ్రామస్తులు అభినందించారు

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్.... పల్నాడు జిల్లా దాచేపల్లిలో పట్టణం లోని ముత్యాలంపాడు రోడ్డులో రైస్ మిల్లు వద్ద విజిలెన్స్ అధికారులు దాడిచేసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నారు. ఈసందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ పేదలకు అందవలసిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం తో దాడి చేసి పట్టుకోవడం జరిగిందని 160 రేషన్ బియ్యం బస్తాలను గుర్తించి లారీ,టాటా ఏసి వాహనాన్ని పట్టుకుని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కి అప్పగించామని రేషన్ బియ్యాన్ని యం యల్ యస్ పాయింట్ కి పంపడం జరిగిందన్నారు. విజిలెన్స్ అధికారులతో పాటు సివిల్ సప్లై డిప్యూటి తాహసీల్దార్ శర్మ ,యస్ఐ సంధ్యారాణి లు పాల్గొన్నారు.

## కృష్ణా విశ్వవిద్యాలయం లోని బాలబాలికలు అన్నిరంగాలలో ముందుండటం హర్షదాయకము: కే.బి.చంద్రశేఖర్



మచిలీపట్నం టౌన్ : నవంబర్ 06 ప్రజాపాలన :కృష్ణా విశ్వవిద్యాలయం, శాస్త్ర, సాంకేతిక కళాశాల లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి. లక్ష్మి దమయంతి తమిళనాడు లోని నీలగిరి కొండలలో నిర్వహించిన జాతీయస్థాయి పర్వతాధిరోహణ యాత్ర-2022 కు ఎంపిక కబడి, సమర్ధవంతంగ పూర్తి చేసుకొని వచ్చిన సంధర్భంగా ఉపకులపతి ఆచార్య కే.బి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ ఎం. రామిరెడ్డి, శాస్త్ర, సాంకేతిక కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.బాబురెడ్డి, మరియు విశ్వవిద్యాలయ ఎన్ .సి.సి అధికారి డా. డి . రామశేఖర రెడ్డి ని కలసి తనకు లభించిన ప్రశంస పత్రాన్ని మరియు బ్యాడ్జ్ ను ఉపకులపతి వారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కే.బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కృష్ణా విశ్వవిద్యాలయం లోని బాలబాలికలు అన్ని రంగాలలో ముందుండటం హర్షదాయకమని తన అభినందనలు తెలియజేశారు. ఎన్ .సి.సి విద్యార్థులందరు ఇదే స్ఫూర్తిని రాబోవు రోజులలో కొనసాగించి విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. అలాగే ఈ అవకాశానిచిన 16(%ూ%) బెటాలియన్ కమాండర్ కల్నల్.సవర్కర్ మరియు వారి సిబ్బంది కి తమ కృతజ్ఞతలు తెలియజేసారు.

## విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండండి





నూజివీడు నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: మారుతున్న కాలంతో పాటు విద్యార్థుల పోకడలు కూడా పరిపరి విధాలా ఉన్నాయని, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని లోక్ సత్తా అధినేత డాక్టర్ జయప్రకాశ్ నారాయణ అన్నారు. నూజివీడు రోటరీ క్లబ్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన విద్యార్థులు ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు లో జయ ప్రకాష్ నారాయణ మాట్లాడారు. నేటి సమాజంలో విద్యార్థులు అనేక వ్యసనాలకు గురికాకుండా తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా బాధ్యత వహించి మార్పు దిశగా కృషి చేయాలన్నారు. నేటి విద్యార్థులను రేపటి మంచి పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనని గుర్తు చేశారు. విశేషమైన కృషిచేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా మెమొంటోళ్లు అందజేసి ఘనంగా సత్కరించారు. స్థానికంగా ఉన్న రోటరీ క్లబ్ సభ్యులు, అభిమానులు, ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాల్లో అన్నసంతర్పణ



నూజివీడు నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి:వయోవృద్ధులైన పెద్దలను గౌరవించడం భారతీయ సంస్కృతి సాంప్రదాయంగా గుర్తించి ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని నూజివీడు డిఎస్పి బి శ్రీనివాసులు అన్నారు. నూజివీడు మండలం తుక్కులూరు గ్రామంలో ఉన్న జెబీఎల్ వృద్ధాశ్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రాధాకృష్ణారెడ్డి సౌజన్యంతో వృద్ధులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ బి శ్రీనివాసులు మాట్లాడుతూ వృద్ధులు అంటే వ్యర్థ పదార్థాలు కాదని భావితరాలకు బంగారు బాటలు వేసే వారదులుగా గుర్తించాలని అన్నారు. వ్యవస్థలు అభివృద్ధి చెందని రోజులలో పెద్దలు తర్వాతి తరానికి అన్ని అంశాలు ప్రబోధిస్తూ అవగాహన కల్పించే వారిని తెలిపారు. నేడు ఎంతటి సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందిన పెద్దల మార్గం నిర్దేశకత్వం ముందు చిన్నవిగానే ఉంటాయన్నారు. పెద్దలను గౌరవిస్తూ తల్లిదండ్రులతో సమానంగా అభిమానించాలని అన్నారు. పెద్దలకు అన్నసంతర్పణ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రాధాకృష్ణారెడ్డి ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఆర్ అంకబాబు, రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ రాధాకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయివేటు స్కూల్ లలో అధిక పీజులు వసూలు చేస్తున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

ప్రజాపాలన ప్రతినిధి: తిరువూరు ప్రయివేటు స్కూల్ లలో అధిక పీజులు వసూలు చేస్తున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు విద్యార్థులు కొత్తగా స్కూల్లో చేరాలంటే అడ్మిషన్ పీజు, అప్లికేషన్ పీజులు అంటూ 1100 రూపాయలు వసూలు చేస్తున్న పట్టించుకొనే నాథుడే కరువయ్యే తిరువూరు మండల విద్యాశాఖ అధికారికే స్వయంగా అడ్మిషన్ పిజు 1000 రూపాయలు తీసుకొంటున్నాము అని ఒక ప్రయివేట్ స్కూల్ వారు చెపుతున్నా వారి పై ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు జిల్లా విద్యాశాఖ అధికారులకు తిరువూరులో కొన్ని ప్రయివేటు స్కూల్స్ వారు అధిక పీజులు వసూలు చేస్తున్నారు అని చెప్పిన ఎలాంటి ఎంక్వరీ చేయకపోవడానికి కారణం ఏంటో తెలియటం లేదు ఒక విద్యార్థి ఎల్ కే జి లో చేరితే అప్లికేషన్ పిజు-100 అడ్మిషన్ పిజు-1000 బుక్స్-1850 యూనిఫామ్-1850 స్కూల్ పిజు-16000 వ్యాన్ పిజులు దూరం బట్టి ఉన్నాయిఇంకా స్కూల్స్ లో ఏమైనా అకేషన్స్ జరిగితే దీనికి అదనం ఎల్ కే జి కే ఇన్ని డబ్బులు వసూలు చేస్తుంటే ఆపైన చదువులకు ఇంకా ఎంత వసూలు చేస్తున్నారో మీరే అర్థం చేసుకోండికొన్ని పాఠశాలలో తల్లిదండ్రులకు తెలిసేలా ఏర్పాటు చేసిన నోటీసు బోర్డులకు మించి అధికంగానే వసూలు చేస్తున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు..కొన్ని పాఠశాలలో నోటీస్ బోర్డులోనే అధిక పీజులు వసూలు చేస్తున్నట్లు పెట్టిన పట్టించుకోని విద్యాశాఖ అధికారులు...కొన్ని ప్రయివేటు స్కూల్స్ వారు ఈ రకంగా భారీ ఎత్తున పీజులు తల్లిదండ్రుల వద్ద ముక్కుపిండి వసూలు చేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు ఎలాంటి ఎంక్వరీ చేయకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోని అధిక పీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూన్న ప్రజలుప్రభుత్వం నిర్ణయించిన పీజులు ప్రయివేటు స్కూల్స్ నోటీస్ బోర్డులలో పెట్టేలా చూడాలని కోరుతున్న ప్రజలు

# అర్హులను అన్వేషించి మరీ లబ్ధి చేకూర్చే పారదర్శక పాలన ఇదే: మంత్రి జోగి రమేష్

పెడన : నవంబర్ 06 ప్రజాపాలన: గత ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఏదో రకమైన వంక పెట్టి వారికి ఆ ఫలాలు దక్కకుండా ఎలా కత్తిరించాలనే ఆలోచనతో పరిపాలన చేయగా, నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను అన్వేషించి మరీ లబ్ధి చేకూర్చుతోం దన్నారు. పారదర్శక పాలన అంటే ఇదే అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు . గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గంలో ఎంతో ఉత్సాహంగా సాగుతోంది. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పెడన పురపాలక పరిధిలో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో 2 వ సచివాలయం పరిధిలోని 5. 6 వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. తొలుత ఆయన ఐదో వార్డులో చిన్న మసీదు వీధిలో అబ్దుల్ రహీం, బషీరున్నిసా,



మహమ్మద్ ఖాసిం, రేష్మ బేగం, అబ్దుల్ సుభాని, సనావుల్లా, అబ్దుల్ మజీద్, అబ్దుల్ బేగ్,అబ్దుల్ గఫార్, అబ్దుల్ వజీద్, సమీవుల్లా, వహీదుల్లా, షేక్ మహబూబ్ బాషా, రహంతున్నిసా, మహమ్మద్ సుభాని, మెహ్రూనీస బేగం తదితరుల ఇంటికి మంత్రి జోగి రమేష్ వెళ్లి అందర్నీ ఆప్యాయంగా పలకరించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ప్రజలు పొందిన లబ్ధి వివరాలతో కూడిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందచేసి జగనన్న ప్రభుత్వం రావడం వలన మీకు ఇన్నిన్ని ప్రయోజనాలు చేకూరడం జరుగుతుందని అలానే నియోజకవర్గాన్ని సైతం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు, 5 వ వార్డులో అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమిక ఉర్దూ పాఠశాలను మంత్రి జోగు రమేష్ సందర్శించారు. అక్కడ చిన్నారులతో కాసేపు ముచ్చటించి అంగన్వాడీ టీచర్లు డి ఝాన్సీ రాణి, కమరున్నిసాలతో మాట్లాడి అంగన్వాడి పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన భరోసానే ఎన్నికల మేనిఫెస్టో గా రూపొందించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలలో 98 శాతం పూర్తి చేశారని అన్నారు. జగన్ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, ప్రజాబలంతో ఆయన హిమాలయ పర్వతమంత ఎదిగిన జగనన్న ను ఎదుర్కోలేక.. ప్రతిపక్ష నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టేలా పలు కుట్రలు కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. అయితే అత్యధిక శాతం మంది ప్రజలు మంచి చేసే తమ వైపే ఉన్నారని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అది నిత్యం తేటతెల్లమవుతుందని మంత్రి జోగి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన మునిసిపల్ ఛైర్మెన్ బళ్ళా జ్ఞాన లింగ జ్యోత్స్న రాణి, 5 వ వార్డు కౌన్సిలర్ వైస్ ఛైర్మెన్ ఎం.డి. ఖాజా, 6 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యం ( బాబులాల్), 3 వ వార్డు కౌన్సిలర్ బళ్ళా గంగయ్య, 4 వ వార్డు కౌన్సిలర్ రెహతున్నీసా, పెడన తహసీల్దార్ పి.మధుసూదన రావు, పెడన మునిసిపల్ కమీషనర్ ఎం. అంజయ్య, పెడన మునిసిపాలిటీ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, వైస్సార్ సీపీ పెడన పట్టణ అధ్యక్షులు బండారు మల్లిఖార్జునరావు, గౌసి, రియాజ్ రెహమాన్, ఆహార సలహా కమిటీ ఛైర్మెన్ హనీఫ్ ఖాన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాన భైరవ లింగం,, ఎం. డి. హఫీజ్, కో ఆప్షన్ మెంబర్లు మున్నా , వీరంకి నరసింహ స్థానిక ప్రజా ప్రతినిధులు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కచ్చితంగా ఈ నెలలో బందరు ప్రజలకు తీయని కబురు వింటారు: ఎంపీ బాలశౌరి



మచిలీపట్నం టౌన్ : నవంబర్ 06 ప్రజాపాలన:సోమవారం మచిలీపట్నం తన కార్యాలయంలో ఎంపీ బాలసౌరి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ , కచ్చితంగా ఈ నెలలో బందరు ప్రజలకు తీయని కబురు వింటారు. చంద్రబాబు హయాంలో పోర్ట్ పై మోసపురితమైన శంఖుస్థాపన లు చేశారు.. ఏ నిర్మాణానికైనా పర్యావరణ అనుమతులు చాలా అవసరం. పోర్ట్ నిర్మాణం చేయాలి అంటే స్టేట్ ప్రభుత్వం అయినా, బ్యాంక్ సంస్థలు అయినా ఆర్థిక సహాయం చేయాలి. పోర్ట్ నిర్మాణానికి 5 వేల కోట్లు అవసరం, డిసెంబర్ లో బందరు పోర్ట్ కు శంఖుస్థాపన చేస్తారు. అన్ని అనుమతులు వున్నపుడే శంఖుస్థాపన చేస్తారు మా సీఎం జగన్మోహన్ రెడ్డి. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ, పామర్రు లో జలజీవన్ మిషన్ క్రింద 750 కోట్ల రూపాయలతో 120 %జూ%, అవనిగడ్డ 130, గుడివాడ 150, 327 కోట్ల రూపాయలు కేంద్ర నిధుల నుండి సాంక్షన్ చేయడం జరిగింది. స్వదేశీ పథకం క్రింద 100 కోట్ల రూపాయలతో టోటల్ గ్రాంట్ తీసుకొచ్చాం వీటిలో పర్యటన అభివృద్ధి క్రింద మంగినపూడి, కొనేరుసెంటర్, హంసలదీవి అభివృద్ధి కి కృషి చేస్తున్నాం. వచ్చే సంవత్సరం మెడికల్ కాలేజి ప్రారంభమవుతుంది. డివిసీమ ప్రజల కల అయిన రేపల్లె కు రైలు మార్గం, పోర్ట్ వచ్చిన తరువాత చెన్నయ్ నుండి రైలు మార్గం పి ఎమ్ గతి శక్తి పథకం ద్వారా రేపల్లె రైల్వే మార్గం నిర్మాణానికి కృషి చేస్తున్న. ముఖ్యమంత్రి కి కూడా ఈ రేపల్లె రైల్వే ప్రబోజల్ నచ్చింది ముందుకు వెళ్దాం అని తెలిపారు.

## హెూంగార్డు యొక్క ఆరోగ్య పరిస్థితి గూర్చి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షించిన జిల్లా ఎస్పీ



మచిలీపట్నం టౌన్: నవంబర్ 06 ప్రజాపాలన:కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని ఈరోజు అధిక సంఖ్యలో భక్తులు పుణ్య స్నానం ఆచరించడానికి రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు వచ్చే భక్తులకు ఎవరికి ఇబ్బంది కలగకుండా ఎక్కడికక్కడ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో బడ్డీల సెంటర్ నుండి దత్తాశ్రమం వరకు మొబైల్ పార్టీ నందు మచిలీపట్నం పోలీస్ స్టేషన్లో వివిధ నిర్వర్తిస్తున్న హెూంగార్డ్-377 జొన్నల శ్రీనివాస కృష్ణ కిషోర్ (56) విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో ఉన్న సమయంలో ఒక్కసారిగా తన ఎడమ చేయి, ఎడమ కాలు లో ఇబ్బంది ప్రారంభమై తీవ్ర అస్వస్థతకు గురవడంతో అదే మొబైల్ పార్టీ నందు ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఇనకుదురు ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరావు తక్షణమే సమాచారం అందించడంతో, అక్కడే ఉన్న ప్రథమ చికిత్స కేంద్రంలో ప్రాథమిక వైద్యం అందించి, మరోక వాహనంలో తీసుకెళ్తే ఆలస్యం అవుతుందని స్వయంగా తన వాహనంలోనే మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి తక్షణ వైద్య చికిత్సలు అందింప చేశారు. తర్వాత ఆయన భార్య పిల్లలకు సమాచారం అందించారు. ఆయన ఆరోగ్యాన్ని పరీక్షించిన వైద్యులు గోల్డే నవర్ సమయంలో అతన్ని హాస్పటల్కి తీసుకురావడం మంచిదైందని లేకుంటే ప్రాణాపాయ పరిస్థితి సంభవించేదని, తక్షణమే వైద్యశాలకు తీసుకురావడానికి కృషి చేసిన ఇన్స్పెక్టర్ సిబ్బందికి వైద్యులు అభినందనలు తెలిపారు. ఆయన భార్య పిల్లల్ని ఇన్స్పెక్టర్ గారు చూసి ధైర్యంగా ఉండమని ప్రాణాపాయ పరిస్థితి ఏమీ లేదని ధైర్యం నింపారు. విధుల్లో ఉన్న సిబ్బంది అనారోగ్య సమస్యతో బాధపడుతుంటే తక్షణమే స్పందించి తన వాహనంలోనే స్వయంగా తీసుకువెళ్లి వైద్యం అందించేలా చేసిన ఇన్స్పెక్టర్ ని ఎస్పీ , డిఎస్పీ అభినందించారు.

## భూ రీసర్వే రైతుల శ్రేయస్సు కొరకే... డా. అపరాజిత్ సింగ్ ఐఏఎస్.



గుడ్లవల్లేరు,ప్రజాపాలన ప్రతినిధి : మండలంలోని కౌతావరం గ్రామ సచివాలయంలో జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా రైతులు,మరియు రెవెన్యూ అధికారులతో మీ భూమి- మా హామీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విజిలెన్స్ జాయింట్ సెక్రటరీ అపరాజిత్ సింగ్ ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులతో ఆవిడ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిస్టాత్మకంగా రైతుల శ్రేయస్సు కొరకు నిర్వహిస్తున్న భూ సర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అధికారులను రీ సర్వే సాగుతున్న తీరుపై ఆరా తీశారు. రెవెన్యూ,సర్వే శాఖల వారు రైతులకు రీసర్వే పై రైతులకు అవగాహన కల్పించి సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల తహశీల్దార్ మహమ్మద్ రహమాన్ సుల్తానా, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఏ డి ఎస్ గోపాల్ రాజ్, డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ, ఆర్ ఐ అరవింద్, మండల సర్వేయర్ రామకృష్ణ, వీఆర్వోలు మల్లికార్జునరావు, రామస్వామి, ప్రసాద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమల్లో అన్నసంతర్పణ



నూజివీడు నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి:వయోవృద్ధులైన పెద్దలను గౌరవించడం భారతీయ సంస్కృతి సాంప్రదాయంగా గుర్తించి ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని నూజివీడు డిఎస్పి బి శ్రీనివాసులు అన్నారు. నూజివీడు మండలం తుక్కులూరు గ్రామంలో ఉన్న జెబీఎల్ వృద్ధాశ్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రాధాకృష్ణారెడ్డి సౌజన్యంతో వృద్ధులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ బి శ్రీనివాసులు మాట్లాడుతూ వృద్ధులు అంటే వ్యర్థ పదార్థాలు కాదని భావితరాలకు బంగారు బాటలు వేసే వారదులుగా గుర్తించాలని అన్నారు. వ్యవస్థలు అభివృద్ధి చెందని రోజులలో పెద్దలు తర్వాతి తరానికి అన్ని అంశాలు ప్రబోధిస్తూ అవగాహన కల్పించే వారిని తెలిపారు. నేడు ఎంతటి సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందిన పెద్దల మార్గం నిర్దేశకత్వం ముందు చిన్నవిగానే ఉంటాయన్నారు. పెద్దలను గౌరవిస్తూ తల్లిదండ్రులతో సమానంగా అభిమానించాలని అన్నారు. పెద్దలకు అన్నసంతర్పణ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రాధాకృష్ణారెడ్డి ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఆర్ అంకబాబు, రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ రాధాకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభాస్ క్రేజీ లైనప్.. ఇన్నెప్పుడు చేస్తాడబ్బా?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మునుపెన్నడూ లేని విధంగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడు. 'బాహుబలి'తో పాన్ ఇండియా స్టార్ గా అవతరించిన ప్రభాస్ ఆ తరువాత చేసిన రెండు సినిమాలు సాహో రాధేశ్యామ్లతో అభిమానుల్ని తీవ్రంగా నిరాశకు గురిచేశాయి. కోట్లల్లో నష్టాలని తెచ్చిపెట్టాయి. అయినా సరే ప్రభాస్ తో సినిమాలు చేస్తామంటూ నిర్మాతలుదర్శకులు పోటీపడుతున్నారు. ప్రస్తుతం ప్రభాస్ మూడు భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ లలో నటిస్తున్నాడు. బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వంలో 'ఆది పురుష్' ని చేస్తున్నారు. పౌరాణిక గాథ నేపథ్యంలో రూపొందిన ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో భాగంగా గ్రాఫిక్స్ వర్క్ జరుపుకుంటోంది. ముందు చేసిన వీఎఫ్ ఎక్స్ వర్క్ పై సర్వత్రా విమర్శలు తలెత్తడంతో చిత్ర బృందం మళ్లీ ఇందు కోసం రూ. 100 కోట్లని కేటాయించి పూర్తి స్థాయి పర్ ఫెక్షన్ తో వీఎఫ్ ఎక్స్ సీన్ లని సరికొత్త దీర్చి దిద్దబోతోంది. దీంతో సినిమా రిలీజ్ ని వచ్చే ఏడాది జనవరికి కాకుండా జూన్ 16కు పోస్ట్ పోన్ చేసిన విషయం తెలిసిందే. ఇదిలా వుంటే ఈ మూవీతో పాటు ప్రభాస్ మరో రెండు క్రేజీ ప్రాజెక్ట్ లలో నటిస్తున్నాడు. కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో 'సలార్' నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో సైన్స్ ఫిక్షన్ 'ప్రాజెక్ట్ కె'లో నటిస్తు విషయం తెలిసిందే. ఈ రెండు భారీ ప్రాజెక్ట్ లు అండర్ ప్రొడక్షన్ లో వుండగానే ప్రభాస్ మరో ప్రాజెక్ట్ ని పట్టాలెక్కించిన విషయం తెలిసిందే. మారుతి డైరెక్షన్ లో సినిమా వద్దని అభిమానులు వారిస్తున్నా ప్రభాస్ మాత్రం ముందుకే వెళుతున్నాడు. రీసెంట్ గా మారుతి డైరెక్షన్ లో ప్రభాస్ నటిస్తున్న మూవీ ప్రారంభమైంది. ఈ మూడింటికే ప్రభాస్ డైట్స్ అడ్జెస్ట్ కావడం లేదంటే 'అర్జున్ రెడ్డి' ఫేమ్ సందీప్ వంగ తోనూ 'స్పిరిట్' పేరుతో ఓ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మూవీ వచ్చే



ఏడాది సెట్స్ పైకి రాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడంటూ వార్తలు వస్తున్నాయి. ఇవి విని అభిమానులు షాక్ అవుతున్నారట. అంగీకరించిన సినిమాలు చేయడానికే డేట్స్ కుదరని పరిస్థితి. ఈ నేపథ్యంలో మరో ప్రాజెక్టా? అని అభిమానులు షాక్ కు గురవుతున్నారట. బాలీవుడ్ డైరెక్టర్ సిద్ధార్ధ్ ఆనంద్ ఈ మూవీకి దర్శకత్వం వహించనున్నాడని మైత్రీ మూవీ మేకర్స్ ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో తెరపైకి తీసుకురానున్నాయని యువీ కూడా ఈ ప్రాజెక్ట్ లో భాగం కానుందని చెబుతున్నారు. ప్రస్తుతం షారుఖ్ ఖాన్ తో 'పఠాన్' మూవీని తెరకెక్కిస్తున్న సిద్ధార్థ్ ఆనంద్ ఈ మూవీకి రూ. 80 కోట్ల మేర రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడట.

## ఆ విషయంలో ఇతరుల జోక్యం వద్దంటున్న రాధిక ఆప్టే..!



మరాఠి ముద్దుగుమ్మ రాధిక ఆప్టే కొంతకాలంగా బోల్డ్ పాత్రలకు కేరాఫ్ గా నిలుస్తున్నారు. కథ డిమాండ్ మేరకు ఎలాంటి హద్దులు లేకుండా నటించడానికి రాధిక ఆప్టే ఏమాత్రం వెనుకడుగు వేయరు. ఈ క్రమంలోనే పలు బాలీవుడ్ చిత్రాల్లో నగ్నంగా నటించి అందరినీ విస్మయానికి గురిచేసింది. కేవలం బోల్డ్ పాత్రలు చేయడమే ముక్కుసూటిగా మాట్లాడటంలోనూ రాధిక దిట్ట. ఈ భామ తరుచూ బోల్డ్ స్టేట్మెంట్ తో వార్తల్లో నిలుస్తూ ఉంటోంది. ఈ క్రమంలోనే ఆమె మాటలు పలుసార్లు వివాదాస్పదమైన ఘటనలు కూడా ఉన్నాయి. రాధిక ఆప్టే హిందీ సినిమాతో అరంగేట్రం చేసినప్పటికీ దక్షిణాదిలోని అన్ని భాషల్లోనూ నటించింది. తెలుగులోనూ పలు సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. 'రక్త చరిత్ర' మూవీతో టాలీవుడ్ కి పరిచయమైంది. నందిని పాత్రలో కన్పించి నటనాపరంగా గుర్తింపు తెచ్చుకుంది. 'రక్త చరిత్ర-2'.. 'ధోని'.. 'లెజెండ్'.. 'లయన్' సినిమాల్లో నటించి తెలుగులోనూ మంచి క్రేజ్ సంపాదించుకుంది. కాగా బాలీవుడ్లో వరుసగా సినిమాలు చేస్తూ అక్కడ బిజీ హీరోయిన్ గా మారిపోయింది. హిందీ.. ఇంగ్లీష్ భాష సినిమాలతో పాటుగా దక్షిణాది భాషల్లోనూ రాధిక ఆప్టే నటిస్తోంది. షార్ట్ ఫిలిమ్స్.. వెబ్ సిరీసుల్లో రాధిక ఆప్టే తనదైన శైలిలో నటిస్తూ ఫుల్ బిజీగా గడుపుతోంది. ఈ క్రమంలోనే రాధిక ఆప్టే నటించిన తాజా చిత్రం 'మోనిక ఓ మై డార్లింగ్' ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలో విడుదలకు ముస్తాబవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా రాధిక ఆప్టే ప్రేమికులు.. దంపతులకు ఒక సలహా ఇచ్చింది. ప్రేమికులు.. భార్యాభర్తల మధ్యలో ఏవైనా మనస్పర్థలు.. గొడవలు లాంటివి తలెత్తితే మధ్యలో మూడో వ్యక్తిని రానీయవద్దని చెబుతోంది. థర్డ్ పార్టీ జోక్యం చేసుకుంటే సమస్య మరింత జఠిలం అవుతుందని పేర్కొంది. దీని వల్ల సంబంధాలు దెబ్బతినే అవకాశం లేకపోలేదని తెలిపింది.

## 'పుష్ప2' ని ఓ రేంజ్ లో చూడబోతున్నామా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పాన్ ఇండియా మూవీ 'పుష్ప' గత ఏడాది డిసెంబర్ లో విడుదలై ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో అందరికి తెలిసిందే. హడావిడిగా విడుదలైనా ఈ మూవీకి దక్షిణాదితో పాటు ఉత్తరాది ప్రేక్షకులు రికార్డు స్థాయిలో విజయాన్ని అందించి బ్రహ్మరథం పట్టారు. ఉత్తరాదిలో హిందీ వెర్షన్ కు ఊహించని స్థాయి విజయం దక్కింది. అదే తరహాలో ఈ మూవీ అక్కడ భారీ వసూళ్లని రాబట్టింది. ఏకంగా హిందీ బెల్ట్ లో పుష్ప వంద కోట్లని కొల్లగొట్టడం ప్రతీ ఒక్కరినీ విస్మయపరిచింది. అల్లు అర్జున్ తొలిసారి ఊరమాస్ క్యారెక్టర్ లో గంధపు చెక్కలు నరికే కూలోడుగా రగ్ద్ పాత్రలో కనిపించడం బిన్నమైన మేనరిజమ్ పాటలు దేవి శ్రీ సంగీతం సినిమాని వరల్డ్ వైడ్ గా వైరల్ అయ్యేలా చేసింది. దీంతో సినిమా అన్ని వర్గాల భాషలకు సంబంధించిన ప్రేక్షకులకు అత్యంత చేరువయ్యింది. తొలి పార్ట్ 360 కోట్లకు మించి వసూళ్లని రాబట్టడంతో దీనికి సీక్వెల్ గా రానున్న 'పుష్ప 2'పై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సుకుమార్ స్క్రిప్ట్ లో భారీ మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఆ కారణంగానే రెగ్యులర్ షూటింగ్ ఆలస్యం అవుతూ వస్తోంది. బడ్జెట్ ని కూడా మైత్రీ మూవీ మేకర్స్ వారు 'పుష్ప 2' కోసం భారీగా పెంచేశారు. ఏకంగా రూ. 350 కోట్లతో ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో తెరపైకి తీసుకురాబోతున్నారు. ఇటీవలే పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ని త్వరలో మొదలు పెట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో రెగ్యులర్ షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా?... 'పేష్ప 2' ఎలా వుండబోతోందా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులకు హీరో అల్లు అర్జున్ తాజాగా సాలీడ్ అప్ డేట్ ని అందించి వాళ్లలో వున్న జోష్ ని రెట్టింపు చేయడంవిశేషం.



## ఆ దాచుకోవాల్సిన అవసరం లేదంటున్న స్వీటీ..!

స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి పుట్టిన రోజు నేడు. 1981 నవంబర్ 7 మంగుళూరులో అనుష్క జన్మించింది. అనుష్క శెట్టి అసలు పేరు స్వీటీ శెట్టి. నేడు 41వ పుట్టిన రోజును జరుపుకుంటున్న అనుష్క శెట్టికి సినీ ప్రముఖులు.. అభిమానులు సోషల్ మీడియాలో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. దీంతో అనుష్క పేరు ఇండియా వైడ్ గా ట్రెండింగ్ అవుతుంది. యోగాను కెరీర్ గా ఎంచుకున్న స్వీటీ శెట్టి అనుహ్యంగా సినిమా రంగంలోకి ఎంటరైంది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సూపర్' మూవీలో హీరోయిన్ ఆఫర్ దక్కించుకుంది. 'సాషా' పాత్రలో మెరిసిన అనుష్క శెట్టి గ్లామర్ పరంగా యూత్ ను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే ఈ అమ్మడికి ఇండస్ట్రీలో వరుస ఆఫర్లు వెల్లువెత్తాయి. స్వీటీ శెట్టికి అనుష్క అని పేరు పెట్టింది కూడా డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథే కావడం విశేషం. అనుష్క శెట్టి సినిమా



రంగంలోకి వచ్చి అప్పుడే 17 ఏళ్లు గడిచిపోయాయి. హీరోయిన్ కెరీర్ పరంగా ఇంతకాలం ఇండస్ట్రీలో కొనసాగడం అంటే మామూలు విషయం కాదు అనుష్క కెరీర్ ను 'అరుంధతి' బిగ్గెస్ట్ హిట్టుగా నిలిచింది. ఈ మూవీలో అరుంధతిగా.. జేజమ్మగా అద్భుతమైన నటనను కనబర్చింది. అయితే అనుష్కపై అన్ని కోట్ల బడ్జెట్ అవసరమా? అది చాలా రిస్క్ అని చాలామంది నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డిని వెనక్కి లాగే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఆయన అనుష్కపై నమ్మకంతో ఈ మూవీని భారీ బడ్జెట్లో నిర్మించి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ సినిమాలో నటనకు గాను అనుష్క శెట్టికి ఫిలిం ఫేర్ తెలుగు ఉత్తమ నటి అవార్డుతోపాటు నంది స్పెషల్ జ్యూరీ అవార్డు దక్కింది. ఈ మూవీ హిట్టుతో అనుష్క ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. అనుష్క కెరీర్లో 'వేదం'..'రుద్రమదేవి'.. 'పంచాక్షరి'.. 'భాగమతి'.. 'నిశబ్దం' వంటి లేడి ఓరియేంటెడ్ సినిమాలు ఉన్నాయి. అలాగే 'విక్రమార్కుడు'.. 'లక్ష్యం'.. 'బిల్లా'.. 'యుముడు'.. 'సింగం'..' మిర్చి'.. 'సింగం-3'.. 'బాహుబలి' వంటి సూపర్ హిట్స్ ఉన్నాయి. స్టార్ హీరోలతో సమానంగా అనుష్క పాత్ర ఉండేలా డైరెక్టర్లు స్క్రిప్ట్ ను రెడీ చేసుకుంటారంటే ఎంతలా తన స్టార్డమ్ పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. తరుచూ పెళ్లి వార్తలతో అనుష్క శెట్టి వార్తల్లో నిలుస్తోంది. ఈ నేపథ్యంలో పలుసార్లు మీడియా ముఖంగా ఆ వార్తలను ఖండించింది. తాను రిలేషన్ షిప్.. పెళ్లికి వ్యతిరేకం కాదని అనుష్క శెట్టి స్పష్టం చేసింది. తాను ప్రేమలో పడితే దాచుకోకుండా చెప్పేస్తానని తెలిపింది.


## త్రివిక్రమ్ నుంచి ప్యాన్ ఇండియా మూవీ ఎప్పుడు?

స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ పుట్టినరోజు నేడు. 1971 నవంబర్ 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భీమవరం జిల్లాలో త్రివిక్రమ్ జన్మించాడు. న్యూక్లియర్ ఫిజిక్స్ లో ఎమ్మెస్సీ చేసి బంగారం పతకం సాధించాడు. ఉపాధ్యాయుడిగా కొన్ని రోజులు పని త్రివిక్రమ్ పని చేశాడు. సాహిత్యంపై మక్కువతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు. సినీ మాటల రచయితగా కెరీర్ ప్రారంభించిన త్రివిక్రమ్ అంచెలంచెలుగా ఎదిగాడు. కథకుడిగా.. దర్శకుడిగా మారి టాలీవుడ్ కి పలు బ్లాక్ బస్టర్ హిట్స్ అందించాడు. 2002లో 'నువ్వే.. నువ్వే' చిత్రంతో త్రివిక్రమ్ దర్శకుడిగా మారాడు. ఇటీవలే ఈ మూవీ 20 ఏళ్లు పూర్తి చేసుకుంది. అలాగే 2008లో పవన్ కల్యాణ్ నటించిన 'జల్సా'తో తివిక్రమ్ ఇండస్ట్రీ హిట్టు అందుకున్నాడు. మహేష్ బాబుతో 'అతడు'.. అల్లు అర్జున్ తో 'జులాయి'..'సన్నాఫ్ సత్యమూర్తి'.. 'అలవైకుంఠరములో.' పవన్ కల్యాణ్ తో 'జల్సా'.. 'అత్తారింటికి దారేది'.. హీరో నితిన్ తో 'అఆ'.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో 'అరవింద సమేత వీర రాఘవ' వంటి హిట్స్ అందుకున్నాడు. అలాగే మహేష్ బాబుతో 'ఖలేజా'.. పవన్ కల్యాణ్ తో 'అజ్ఞాతవాసి' వంటి ఫ్లాప్స్ సైతం తన ఖాతాలో వేసుకున్నాడు. మాటల మాంత్రికుడిగా... గురూజీగా ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న త్రివిక్రమ్ నేడు 51వ పుట్టిన రోజున జరుపుకుంటున్నాడు. ఈ నేపథ్యంలోనే సినీ ప్రముఖులు.. అభిమానులు ఆయన సోషల్ మీడియాలో



పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. దీంతో సోషల్ మీడియాలో ఆయన పేరు ట్రెండింగ్ అవుతోంది. ఇదిలా ఉంటే త్రివిక్రమ్ తోటి దర్శకులైన రాజమౌళి.. సుకుమార్.. పూరి జగన్నాథ్.. కొరటాల శివలు ప్రస్తుతం ప్యాన్ ఇండియా సినిమాలు చేస్తున్నారు. వీరితో పోలిస్తే త్రివిక్రమ్ కాస్తా వెనుకబడినట్టే కన్పిస్తోంది. త్రివిక్రమ్ తెలుగు ప్రేక్షకులను మాత్రమే దృష్టిలో ఉంచుకొని సినిమాలు చేస్తున్నారు. దీంతో ఆయన నుంచి ప్యాన్ ఇండియా స్థాయి సినిమాలు రావడం లేదనే టాక్ విన్పిస్తోంది.

## బాలయ్య కోసం ఆ బ్యూటీని దించేస్తున్నారా?



నందమూరి బాలకృష్ణ 'అఖండ' బ్లాక్ బస్టర్ హిట్ తరువాత మళ్లీ ఫామ్ లోకి వచ్చేసిన విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకోవడమే కాకుండా వసూళ్ల పరంగానూ బాలయ్య సినిమాల్లో సరికొత్త రికార్డుని సృష్టించింది. ఈ మూవీ అందించిన సక్సెస్ జోష్ లో వున్న నందమూరి బాలకృష్ణ అదే ఊపుతో 'క్రాక్' ఫేమ్ గోపీచంద్ మలినేని సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇటీవలే ఈ భారీ యాక్షన్ డ్రామాకు 'వీర సింహారెడ్డి' అనే టైటిల్ ని ఫైనల్ చేసిన విషయం తెలిసిందే. అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ మూవీలో నందమూరి బాలయ్య సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ లో మరింత పవర్ ఫుల్ గా కినిపించనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఈ నేపథ్యంలో ఈ మూవీని 2023 సంక్రాంతికి భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు మేకర్స్ తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ఈ మూవీని సంక్రాంతి బరిలో నిలుపుతామని ప్రకటించిన చిత్ర బృందం త్వరలో రిలీజ్ డేట్ ని ప్రకటించబోతోంది. శృతిహాసన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో వరలక్ష్మీ శరత్ కుమార్ మలయాళ నటి హనీ రోజ్ కన్నడ నటుడు దునియా విజయ్ లాల్ రవిశంకర్ చంద్రిక రవి నటిస్తున్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ ని పూర్తి చేస్తున్న చిత్ర బృందం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని పూర్తి చేసి త్వరలోనే ప్రమోషన్స్ ని ప్రారంభించబోతున్నారు. ఇదిలా వుంటే ఈ మూవీ తరువాత బాలకృష్ణ స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో కలిసి 'రామారావు గారు' అనే మూవీని చేయబోతున్న విషయం తెలిసిందే. ఇందులో బాలయ్య వయసు మళ్లిన వ్యక్తిగా పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై యువ నిర్మాతలు హరీష్ పెద్ద సాహు గారపాటి నిర్మించనున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com